# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 6, సంచిక 3 | ఫిబ్రవరి, 2026 | పుటలు 30


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-7 | సమాజ వార్తవాహిని |
| 8-9 | కీర్తి కిరీటాలు |
| 10 | సంపాదకీయం |
| 10 | ముఖాముఖీ |
| 11 | బహిరంగ వేదిక |
| 12-13 | ఆలంబన క్షేత్రం |
| 14-15 | ఆంధ్ర ప్రదేశ్ |
| 16 | తెలంగాణ |
| 16 | ఛత్తీస్గఢ్ |
| 16 | ఒడిశా |
| 17-18 | కలం స్నేహితులు |
| 19 | వివాహ వేదిక |
| 20 | వ్యవస్థాపక సీమ |
| 20 | మన యూట్యూబర్లు |
| 21 | ప్రతిభాస్థలి |
| 21 | ఆరోగ్యమస్తు |
| 22 | భువన కరణం |
| 23-25 | ఐక్యవేదిక విశేషాలు |
| 26-30 | కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. |


## ఐక్యవేదిక - పెద్ద కలలతో!


శిష్టకరణం ఐక్యవేదిక కోసం నేను కన్న మూడు కలలు బాగా సాకారమయ్యాయి అనుకుంటున్నాను: అవి 'శిష్టకరణం లేఖ', 'skiv.online' మరియు 'లేఖ యాన్యువల్ అవార్డ్స్'.

ఈ రోజు, మరికొన్ని కలల గురించి ప్రస్తావించాలనుకుంటున్నాను. వీటి గురించి గతంలో చర్చించడం జరిగింది. కొన్ని ఇప్పటికే చిన్న స్థాయిలో ప్రారంభించడం కూడా జరిగింది. మూడు కలలు గొప్పగా సాకారం కావడానికి 5 సంవత్సరాలు పట్టింది. ఇతర కలలు ఎప్పుడు రూపుదిద్దుకుంటాయో తెలియదు. కానీ, మా నమ్మకం అవి తప్పకుండా నెరవేరుతాయి అని!

**సమాజ వివాహ పరిచయ వేదిక**: ఇది 5 సంవత్సరాల క్రితమే ప్రారంభించాము. కానీ ఇతర మూడు పెద్ద కార్యక్రమాల వలె ఇది బహుశా మన సమాజం దృష్టిని అంతగా ఆకర్షించలేదు. వెబ్‌సైట్‌లో ఒక భాగంగా ఉన్న ఈ 'Vivaha Vedika' వెనుక ఉన్న ఆలోచన ఏమిటంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శిష్టకరణాలు వివాహ సంబంధాల కోసం చూస్తున్నపుడు వారికి ఒక ఉమ్మడి వేదికను అందించడం. ప్రస్తుతం, వివిధ సంఘాలు, వ్యక్తులు వివాహ సేవలను అందిస్తున్నారు, కానీ వారు విడివిడిగా పనిచేస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ వేదిక వారందరినీ ఏకం చేయగలదు. ఒక పక్క సంబంధిత పక్షాల ప్రయోజనాలను కాపాడుతూ.

ఈ కార్యక్రమాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి మేము కొన్ని చర్చలు జరుపుతున్నాము. మేము పరిశీలిస్తున్న ఒక ఆసక్తికరమైన ఆలోచన ఏమిటంటే, ప్రతి వారం కొన్ని గంటలు కేటాయించగల గృహిణులు, విద్యార్థులు మొదలైన వారికి ఈ ప్లాట్‌ఫామ్ ఒక చిన్న ఆదాయ వనరుగా కూడా ఉపయోగపడుతుంది. రాబోయే రోజుల్లో మరిన్ని వివరాల కోసం ఎదురు చూడండి.

సమాజ జనాభా గణన: కొన్ని సంఘాలు/సమూహాలు దీనిని చేపట్టే ప్రణాళికలు కలిగి ఉన్నట్లు లేదా ఇప్పటికే చేపట్టి గణనీయమైన పురోగతిని సాధించినట్లు కనిపిస్తోంది. ఈ విషయమై ఐక్యవేదిక ఇప్పుడు డ్రాయింగ్ బోర్డు వద్ద ఉంది. కుల జనాభా గణనను చేసే సమగ్ర వ్యవస్థను ప్లాన్ చేస్తోంది. మా ఆలోచనా ప్రక్రియలో "కుటుంబ జనాభా గణన" చేసే ఉద్దేశం ఉంది. (మా వెబ్‌సైట్‌లో నమోదైన సభ్యుల కోసం ఉన్న My Family Tree లాంటిది.) ఆధార్ ప్రామాణీకరణ (GOI యొక్క సురక్షితమైన, గోప్యతా హామీ ఇంటర్‌ఫేస్‌ను ఉపయోగించి) ఆధారంగా ఒక ప్రత్యేకమైన ఐడి జనరేషన్ ప్రక్రియ మా విధానంలో భాగంగా ఉంటుంది.



**సమాజ "ఎన్నికల సంఘం"**: మన సమాజంలోని వివిధ సంఘాలు తమ కార్యనిర్వాహక వర్గాలకు ఎన్నికలు నిర్వహించడంలో సహాయపడగల ఒక సంస్థను ఏర్పాటు చేయాలనేది మాకున్న మరో కల. ఐక్యవేదిక చేపట్టే ప్రతి పనిలాగే, ఈ "ఎన్నికల సంఘం" కూడా స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించే ఒక క్రమబద్ధమైన, సమగ్రమైన, నిష్పక్షపాత ప్రక్రియను కలిగి ఉంటుంది. దీనికి సంబంధించిన స్పష్టమైన ప్రణాళికలతో మేము త్వరలోనే మీ ముందుకు వస్తాము.

ఎప్పటిలాగే పెద్ద కలలను కంటున్నాము! ఆ కలలు సాకారం అయినప్పుడు, మనం ఒక శక్తివంతమైన సమాజం అవ్వాలనే అనే మా దార్శనికత నెరవేరుతుందని ఆశిస్తున్నాము.

*- నరహరినాథ్ శేఖరమంత్రి*
*వ్యవస్థాపక సభ్యుడు, శిష్టకరణం ఐక్యవేదిక*
*వ్యవస్థాపక ప్రచురణకర్త, శిష్టకరణం లేఖ*


## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).


www.skiv.online

# సమాజ వార్తవాహిని

## సంక్రాంతి సంబరాల్లో శిష్టకరణాలు

1) ఉమ్మడిగా కోడూరు వారి సంక్రాంతి సంబరాలు. పాలకొండ మండలంలోని వాటపాగు గ్రామం లో ఈ ఏడాది స్వర్గీయ కోడూరు పట్టాభి గౌరమ్మ కుటుంబీకులు సంక్రాంతి సంబరాలు ఘనంగా ఉమ్మడి గా జరుపుకున్నారు, చెన్నై, విశాఖపట్టణం,విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ, సాలూరు, పార్వతీపురం, కోటబొమ్మాళి, తదితర ప్రాంతాల నుండి వచ్చిన కోడూరు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు భోగి, సంక్రాంతి, కనుమ ఈ మూడు రోజులు సుమారు వందమంది కి పైగా ఆట, పాటలతో ఎంతో ఆనందంగా గడిపారు సంక్రాంతి రోజున ఎడ్ల బళ్ల పై కూర్చుని ఊరంతతిరిగి శివారు ప్రాంతంలోని గ్రామదేవత ను దర్శించుకున్నారు ఈ సందర్భంగా కోడూరు కుటుంబ సభ్యులఫోటో లతో కూడిన వార్షిక క్యాలెండర్ ను కోడూరు జగన్నాథరావు,రాజారావు దంపతులు ఆవిష్కరించారు



2) శిష్ట కరణం ప్రముఖులు, మరణానంతరం లేఖ శిష్ట శిరోమణి అవార్డ్2025 గ్రహీత కీ. శే ఏ వీ జగన్నాథరావు పట్నాయక్ గారి వారసులు వారి సంప్రదాయాన్ని పాటిస్తూ ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా 14- 1- 2026 భోగి నాడు రాజాంలో ఉదయం శ్రీకృష్ణార్జున దంపతులు మరియు శ్రీమతి లీలా కుమారి గారు ఇతర కుటుంబ సభ్యులు శ్రీ జె ఎల్ కె టైల్స్ ప్రాంగణంలో సుమారు 500 మంది నిరుపేద కుటుంబాలకు.. రాజాంలో ఉన్న కొన్ని శిష్ట కరణ కుటుంబాలకి.. వారి శ్రేయోభిలాషులకి..కొత్త దుప్పట్లు చీరలు మగవారికి డ్రస్సులు పంపిణీ చేశారు. మరియు అదే రోజు సాయంత్రం కంచరాన వద్ద కీశే ఏవి జగన్నాథరావు పట్నాయక్ గారి పాలరాతి విగ్రహ మండపం లో వారి పెద్ద కుమారుడు శ్రీ ఏవి నాగార్జున గారు.. శ్రీమతి లీల కుమారి గారు డాక్టర్ స్వాతి వాసంతి అన్వేష్ గారు ఇతర కుటుంబ సభ్యులు కలిసి రాజాం పరిసర ప్రాంతాలు.. చీకటిపేట, కంచరాం. ప్రాంతాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు...నాగార్జున గారి శ్రేయోభిలాషులకు.. కొత్త వస్త్రాలు.. పారితోషకాలు పంపిణీ చేసారు. తండ్రి పాటించిన సంప్రదాయాన్ని కుమారులిద్దరూ ఎంతో బాధ్యతతో పాటించడం ప్రజలందరూ మెచ్చుకున్నారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.




3) 15-1-2026 సంక్రాంతి పండగ నాడు మన ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణం సంఘం (63/1979) అధ్యక్షులు మరియు బీసీ సంక్షేమ సంఘం,శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు అయిన శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారి స్వస్థలమైన శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం మదనాపురం గ్రామం లో ప్రతీ ఏడాది చేసినట్టే ఈ ఏడాది సంక్రాంతి కి కూడా వారి ఆధ్వర్యంలో గ్రామస్తులకు, పేద రైతులకు, కూలీలకు సుమారు 250 మందికి కొత్త బట్టలు వితరణ చేశారు.అందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు సుమారు 250 మందికి దుప్పట్లు చీరలు లుంగీలు అందచేశారు ఈ కార్యక్రమం లో వీరి సతీమణి శ్రీమతి పోలుమహంతి (ప్రతాపరావు) సాయి సుజాత , శ్రీ పోలుమహంతి ప్రభాకర్ , RIMS అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ పోలుమహంతి మనోజ్ , కాకినాడ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీ పోలుమహంతి రాజేష్ , రూప కుమారి, శ్రీనివాసరావు, ప్రభు, డా శృతి, కురుపాం డాక్టర్ డా సుకృత్, సుమంత్, పొన్నాన పాపయ్య సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తదితరులు ఎక్కువ సంఖ్యలో గ్రామస్తులు బంధువులు పాల్గొన్నారు వీరి దాతృత్వాన్ని స్థానిక ప్రజలు అభినందించి ధన్యవాదాలు తెలిపారు..వీరికి అభినందనలు తెలియజేద్దాం.




4) నిరుపేదలకు అండగా మేమున్నాం సేవా సంస్థ ఉంటుంది తోడుగా. తెలుగు సంస్కృతి సంప్రదాయాల పెద్దల సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం ఆధ్వర్యంలో పండుగ కానుకగా పట్టణంలోనీ గాంధీ నగర్ లో నివాసం ఉంటూ, రోడ్డు పక్కన ప్లాస్టిక్ డబ్బాలు ఇతర వ్యర్థాలు ఏరుకుని జీవనం సాగించే కడు పేదరికం అనుభవిస్తున్నప్పటికి ఆయన భార్యకు కాలు విరిగి అనారోగ్యం బారిన పడిన ఆమెకు సేవలు చేస్తున్న వృద్ధుడు ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు 66 దంపతులకు బట్టలు మరియు కొన్ని పచారీ సరుకులు పండ్లు నగదు 3500/- లు వారికి సంక్రాంతి పండుగ సందర్భంగా వారికి పండుగ కానుకగా అందచేసి వారి ఆశీర్వాదం తీసుకుని వృద్ధ దంపతులకు ధైర్యం కల్పించి సహకరించడం జరిగింది మాతో పాటు ఒక పేద కుటుంబం పండుగ చేసుకోవాలని సంస్థ సభ్యులు తమ వంతు సహాయం అందించి వారి మంచి మనసు చాటు కున్నారని స్థానికులు మిత్రులు సంస్థ యొక్క ఔదార్యం చాటుతు సంతోషం వ్యక్తం చేసి అభిలషించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం, కోశాధికారి సింగరాజు సూర్య ప్రకాశ రావు,సభ్యులు, ఏలూరి వెంకటేశ్వర రావు, రౌతుల కామేశ్వర రావు స్థానికులు మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు





5) ఆమదాలవలస శిష్ట కరణ సంఘ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయినటు వంటి శ్రీ బి. వి. ఎస్. ఎన్. మూర్తి గారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా శిష్ట కరణ కుటుంబం లో ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి, సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లో ల వున్న నిరుపేదలకు (పురుషులకు &మహిళలకు ) మరియు కులాలకు అతీతంగా వున్నా పేదలకు గత పది వసంతలుగా బట్టలు పంచడం జరుగుతుంది. మగవారికి లుంగీ, తువ్వలు, మరియు మహిళలకు చీర, జాకెట్, 100/- నగదు, అనారోగ్యం తో వున్నవారికి బ్రేడ్ ఇవ్వడం జరిగింది.ఇదే కాకుండా పేద కుటుంబం లో ఎవరైనా మరణించిన వారికీ ఖర్చులు నిమిత్తం కొంత నగదు కు ఇవ్వడం మరియు చాలా మంచి సేవా కార్యక్రమాల్లో కూడా తన ఉదారత ను ఎటువంటి బేధం, స్వార్థం లేకుండా చేయడం జరుగుతుంది. మొత్తం 65మంది కి అందివ్వడం జరిగింది.. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు బి. వి. ఎస్. ఎన్. మూర్తి, సెక్రటరీ బమహేష్ గారు, కె. ప్రహ్లాదరావు, ఎం. రవీంద్ర బాబు, ఎస్. వెంకటేశ్వరులు, కె. యోగేశ్వర రావు, కె. వి. రమణ మూర్తి, కె.శ్రీధర్,

# సమాజ వార్తవాహిని

## సంక్రాంతి సంబరాల్లో శిష్టకరణాలు

బి. దామోదర్ పట్నాయక్, బి. పార్వతీసం, బి. వి. రమణ మూర్తి, వి. రామకృష్ణ, యూ. వి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

6) ప్రతీయేటా నిర్వహించిన విధంగానే పార్వతీపురం శిష్టకరణ సంఘం ఈయేడాది కూడా ఆర్థికంగా వెనుకబడిన 60 కుటుంబాలకు సంక్రాతి సాయం' అందజేసింది. జయబాబు గారి కార్యాలయం వద్ద జనవరి 10 వ తేదీన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అందించిన ఈ సహాయం కింద ప్రతీ కుటుంబానికీ నగదు మరియు కిరాణా సరుకులను నూతన వస్త్రాలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం కార్యదర్శి జయబాబు గారు తనవంతు సాయంగా మహిళలందరికీ చీరలను, పురుషులకు లుంగీ, తువ్వాలును అందించారు. ఈ కార్యక్రమం కోసం సంక్రాతి సాయం' పేరుతో శిష్టకరణ సంఘం సభ్యుల నుండి ముప్పై వేల రూపాయల వరకు విరాళాలు అందాయి. కాగా మరో ముప్పై



వేల రూపాయలను 'మనవాళ్ళకు మనసాయం' వాట్సాప్ గ్రూపు సమకూర్చిందిఈ కార్యక్రమంలో బెలగాం జయప్రకాశ్ నారాయణ్ (జయబాబు ), పార్వతీపురం శిష్టకరణ సంఘం అధ్యక్షులు బెహరా గుంపస్వామి, కార్యదర్శి డొంకాడ లక్ష్మణరావు, కోశాధికారి అడ్డాపుశిల ఆనందగజపతిరావు, మనవాళ్ళకు మన సాయం అడ్మిన్ పక్కి రవీంద్రనాథ్, ఉరిటి కిరణ్, బెహరా రమేష్ పాత్రుడు, బెలగాం చంద్రశేఖర్, వాండ్రంగి దుర్గాప్రసాద్, పక్కి గోపాలకృష్ణ, రావుపల్లి తులసీదాసు, రావుపల్లి రవికిరణ్, గురువాం వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

7) 14-1-2026 నాడు సంక్రాంతి సందర్భంగా విజయనగరం పట్టణం లో ఉన్న సుధారాణి చారిటబుల్ ట్రస్ట్ తరఫున దివ్యాంగులకు, నిరుపేదలకు నిత్యావసర సరకులను ట్రస్ట్ చైర్మన్ శ్రీ మార్కొండ పట్నాయకుని గౌరీశ్వర రావు గారు అందించారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు,బంధువులు పాల్గొన్నారు.వీరికి అభినందనలు తెలియజేద్దాం.



8) మకర సంక్రాంతి సందర్భంగా డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుక దుప్పట్లు నిత్యవసర వస్తువులు నిరుపేదలకు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. సంక్రాంతి పండగని అని రాబోయే తరాలకి తెలుగు సంస్కృతి పట్ల మరింత విలువలతో కూడిన సంఘ సంస్కృతి గురించి తెలియజేయాలని పిలు



పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డి.సత్యారావు, అధ్యక్షులు పివిఎన్ మూర్తి, డాక్టర్ వినీలబాయ్ పట్నాయక్, మానాపూర్ శివాజీరావు, శేఖరమహంతి వరలక్ష్మి, ఎం. శ్రీధర్ కుమార్, డి.కళ్యాణి, స్థానిక యువతీ యువకులు పాల్గొన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రత్యేక గీతాలు ఆలపించారు.

9) శ్రీ ఎస్ యెన్ కె మహంతి నాయకత్వంలో శిష్టకరణ సంఘ సభ్యులు కల్సి సంక్రాతి సంబురాలు జరుపుకున్నారు.



10) 13-1-2026 నాడు పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం లో గల పేద శిష్టకరణ బంధు కుటుంబాలకు (18 కుటుంబాలు) సంక్రాంతి కానుకలగా నిత్యావసర వస్తువులు అందజేసారు కొమరాడ శిష్టకరణ సంక్షేమ సంఘం నాయకులు.



11) 11-1-2026 నాడు సంక్రాంతి సందర్భంగా పాలకొండ శిష్ట కరణ సంక్షేమ సంఘం (21/1987) అధ్యక్షులు భాసూరి శ్రీధర్ బాబు మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ సాహిని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శిష్ట కరణం రిటైర్డ్ ఉద్యోగులు 17 మందిని ఘనం గా సత్కరించారు. అలాగే వివిధ రంగాలలో ప్రతిభ చూపిన శిష్ట కరణం ప్రముఖులను సత్కరించారు. 50 కుటుంబాలకు సంక్రాంతి కానుక గా నిత్యావసరాల వస్తువులను అందజేశారు. ఎక్కువ సంఖ్యలో బంధువులు హాజరయిన ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు డా ఇప్పిలి అప్పల నరసింహం పట్నాయక్ ముఖ్య అతిథి గా హాజరయి ప్రసంగించారు వీరికి అభినందనలు తెలియజేద్దాం





12) ఆంధ్ర రాష్ట్ర శిష్టకరణం సంఘం మహిళా అధ్యక్షురాలు మరియు భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అయిన దబ్బీరు ప్రశాంతి పట్నాయక్ (ఎం.ఏ.), హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరికీ ఆనందం మరియు శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. మామిడి తోరణాలు, పసుపు, కుంకుమ, ముత్యాల రంగవల్లులతో అలంకరించబడిన ఇళ్లు పండుగ కాలంలో ఆనందం, శాంతి మరియు కుటుంబ సామరస్యానికి కేంద్రాలుగా ఉండాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.



# సమాజ వార్తవాహిని

## సంక్రాంతి సంబరాల్లో శిష్టకరణాలు



13) సంక్రాంతి వేడుకల్లో భాగంగా, భీమిలి నియోజకవర్గం, ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామంలో సంక్రాంతి కమిటీ (ఆర్ఎస్ఎస్) పర్యవేక్షణలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ శుభ బలరాం ఛారిటబుల్ సేవా ట్రస్ట్ ఛైర్మన్ మరియు బీజేపీ నాయకులు శ్రీ పి. వి. వి. ప్రసాద రావు పట్నాయక్‌తో పాటు గ్రామస్తులు, సమాజ సభ్యులు మరియు నాయకులు ఉత్సాహంగా పాల్గొని సాంప్రదాయ వేడుకలను జరుపుకున్నారు.



14) భోగి పండుగ సందర్భంగా, 42వ డివిజన్ జనసేన పార్టీ కార్పొరేట్ అభ్యర్థి శ్రీమతి త్యాడ కనకమహాలక్ష్మి, త్యాడ రామకృష్ణారావు (బాలు) దంపతులు 42వ డివిజన్ లో ఉన్న పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రములను అందివ్వడం జరిగింది.



15) సంక్రాంతి పండుగ సంర్భంగా శిష్టకరణ పేద మహిళలు లకు శిష్టకరణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కెవి రమణమూర్తి ఆర్థిక సహాయంతో పేద మహిళలకు చీరలు, పురుషులకు లుంగీ, టవలు, క్యాలెండర్లను వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు. అముదాలవలస నియోజకవర్గం లో ఉన్న 35 మంది కులంలో ఉన్న నిరుపేదలకు అందజేసినట్లు కె.వి రమణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఏ గజపతి, కరకవలస రమణమూర్తి, వెంకు మహంతి వెంకటరమణమూర్తి, ఉదిటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





16) దవలేశ్వరం లో మన శిష్ఠకరణ కులస్తుడు దవలేశ్వరం సంఘం యాక్టీవ్ మెంబెర్ అయిన మన IT శ్రీనివాస్ గారి ఆధ్వర్యములో ఎంప్లాయిస్ కాలనీ లో సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీ లలో 1st, 2nd, 3rd ప్రయజ్ లను మన తూర్పుగోదావరి జిల్లా శిష్ఠకరణ సంఘ ఆద్యక్షలు, ఉపాధక్షులు, ప్రధాన కార్యదర్ధి శ్రీయుతులు పొట్నూరు శివ సూర్య ప్రకాశరావు (ravi), వీణ0 రామ చంద్రరావు, ఉరిటి మాష్టారు, రఘుపాత్రుని సాయి బాబు గార్లను ఉచిత రీతిన గౌరవించి విజేతలకు బహుమతులు ఇప్పించుట జరిగినది.



17) వెల్లంకి లో సంక్రాంతి కమిటీ, (వెల్లంకి ఆర్ఎస్ఎస్ శాఖ) గ్రామ పెద్దలు యువత ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వెల్లంకి ఊరంతా కూడా కులమతాలకతీతంగా అందరూ ఒక్క దగ్గర సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు,ముగ్గుల పోటీలు,క్రీడలు పోటీలు అనేక సంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పోలీస్ పులిపాటి అనిల్ కుమార్ గౌరవ అతిధి బిగ్ బాస్ 9" విన్నర్ కళ్యాణ్ పడాల,విశిష్ట అతిథిలు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సూర బత్తుల అప్పలరాజు, శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ ఛైర్మన్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్,బిజేపి నాయకులు ముఖ్య వక్త తమ్మిన నర్సింగ్ రావు (ఆర్ఎస్ఎస్) పాల్గొని వారు మాట్లాడుతూ గుడిసెలు,ఎద్దులు బండ్లు అనేవి ఒకానొక రోజుల్లో మన గ్రామాల్లో ఉండేవి కానీ ఇప్పుడు కనుమరుగైపోయాయి. ఇక్కడ ఉన్న ఎద్దుల బండి,పూరి గుడిసెలు ఆచారాల గురించి అనేవి మనకు తెలుసు కానీ మన పిల్లలకు వాటి గురించి తెలియదు.రాబోయే తరాలకు కూడా వాటి గురించి తెలియాలని ఉద్దేశంతో ఏర్పాటు చేశారని మన పిల్లలు ఎప్పుడూ బడికి వెళ్తారు లేదంటే ఖాళీగా ఉంటే మొబైల్స్ చూస్తారు తప్ప ఇలాంటి క్రీడ మైదానం ఏర్పాటు చేసిన పిల్లలు ఒక ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేశారు. మనం ఎప్పుడూ కూడా న్యూస్ లో చూస్తూ ఉంటాం ఈస్ట్ గోదావరి వెస్ట్ గోదావరి అక్కడ ఇలాంటి సంబరాలు జరుపుకుంటూ ఉంటే మనం ఓన్లీ న్యూస్ వరకు మాత్రమే చూస్తారు. అలాంటివి ఈపుడూ మన ఊర్లో మనం చూసి వుండము సంక్రాంతి సంబరాలు ప్రతి ఒక్కరిలో కూడా ఒక అవగాహన వచ్చింది మన ఊర్లో కూడా సంక్రాంతి సంబరాలు చూసిన చుట్టుపక్కల గ్రామాల వారు మనం కూడా మన గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని ఒక ఆలోచన వచ్చింది ఈ సంబరాలకు కులమతాలకు అతీతంగా అందరూ వచ్చి ఇది మన పండుగ అని గొప్పగా చెప్పారు. ఈ సందర్భంగా వారి చేతులు మీదుగా ముగ్గులు పోటీలు,క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ పెద్దలు యువత మహిళలు అందరూ పాల్గొన్నారు.



18) శ్రీకాకుళం అరసవిల్లికి చెందిన మణిపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పిలి, రెడ్డి పేట మరియు ముద్దాడ గ్రామాలలో వయవృద్ధులకు, వికలాంగులకు సుమారు 200 మందికి కొత్తదుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మణి పాత్ర ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన మన శిష్ట కరణం ప్రముఖులు శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు మరియు శ్రీమతి భాగ్యలక్ష్మి గార్ల చేతుల మీదుగా ఈ దుప్పట్ల వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ఇప్పిలి సర్పంచ్ లోలుగు శ్రీనివాస్, ఇప్పిలి ఎంపిటిసి ప్రతినిధి ఇప్పిలి సత్యనారాయణ, గ్రామ పెద్దలు పిల్ల చంద్రమౌళి, డీలర్ శ్రీనివాసరావు, కుప్పిలి గోపికృష్ణ, ఎం టి వి ఆర్ మూర్తి, ఎంసీఏ మహిళా కార్యదర్శి పల్లి తేజలక్ష్మి, డ్రీమ్ ఎడ్జ్ రావాడ అప్పారావు, మజ్జి జనార్దన్ రావు, వడగ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ వార్తవాహిని

## సంక్రాంతి సంబరాల్లో శిష్టకరణాలు

19) 18-1-2026 నాడు ఛత్తీస్గఢ్ రాయపూర్ పట్టణం లోని సంపూర్ణ మీటింగ్ హాల్ వేదికగా జరిగిన సంక్రాంతి మిలన్ కార్యక్రమం లో రాయపూర్ కు చెందిన సామాజిక్ కళ్యాణ్ సంస్థ (తెలుగు సేవా సమితి) ఆధ్వర్యంలో మన శిష్ట కరణంలు, బహుభాషా సాహితీవేత్త అయిన శ్రీ డబ్బీరు ప్రభాకర్ కి మెమెంటోనందించి సత్కారం చేశారు



20) 14-1-2026 నాడు సంక్రాంతి పండగ సందర్భంగా రేగిడి మండలం వన్నలి గ్రామానికి చెందిన 20 మంది పేదవారికి నిత్యావసర సరకులు పంపిణీ చేశారు మన శిష్ట కరణం ప్రముఖులు, పూర్వపు ఆంధ్రా బ్యాంకు రేగిడి బ్రాంచి మేనేజర్ శ్రీ వంతరాం చంద్రమౌళి



21) ముక్కనుమ పర్వదినాన గోపూజ నిర్వహించిన అవిలాల శ్రీధర్.



సంక్రాంతి వీడ్కోలు పండుగగా ముక్కనమ నిర్వహించు కుంటాము. అలాంటి ముక్కనుమ రోజు అవిలాల శ్రీ కపిలేశ్వర మరియు పిల్లారేశ్వర స్వామి ఆలయము నందు ఆవు మరియు దూడను తెప్పించి, ఆ రెండిటిని మంచినీటితో శుభ్రం చేసి, పసుపు కుంకుమ మరియు పూలమాలతో అలంకరించి, వాటికి అరటి పండ్లు అరటి ఆకులు మేతగా అందించారు. తదుపరి అర్చన నిర్వహించి గోవుకు పూలు అక్షితలతో పూజ నిర్వహించి వాటికి ప్రదక్షిణ చేసి పూజించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోవు ఎంతో విశిష్టమైనదని మనం అనగా మానవాళి అమ్మ పాల తర్వాత గోవుపాలతోనే పెరిగి పెద్దవుతామని కాబట్టే గోవును గోమాత అని సంబోధిస్తారు. మన మనుగడకు ఎంతో దోహదపడుతున్న గోమాతకు సేవ చేసే భాగ్యం ఈరోజు మాకు దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు.

22) మా ఊరు సంక్రాంతి సంబరాలు లో పాల్గొన్న జనసేన మచిలీపట్నం ఇంచార్జ్ *బండి*రామకృష్ణ తెలుగుదేశం పార్టీ శిష్ట కరణం సాధికార సమితి కన్వీనర్ అక్కుమహంతి*రాజా గారుమరియు కూటమి నాయకులు



23) 10- 1- 2026 నాడు ప్రారంభించి సంక్రాంతి పండగ రోజులలో కూడా రాజాం ప్రాంతీయ శిష్ట కరణ సంఘం ఆధ్వర్యంలో కొత్త చీరలు, పంచెలు, తువ్వాళ్ళు పంపిణీ చేయడం జరిగింది.సంక్రాంతి -2026 సందర్భంగా చీరలు పంపిణీ కార్యక్రమం రాజాం శిష్ట కరణ సంఘం పరిధి లో రాజాం, జి సిగడాం, సంతకవిటి, రేగిడి ఆమదాలవలస మండలాలలో మన శిష్ట కరణం కుటుంబ ఆడపడుచులకు కొత్త చీరలు, మగవారి కి కొత్త పంచె, తువ్వాలు వారి వారి ఇంటికి వెళ్లి పంపిణీ చేయటం జరిగింది. కన్వీనర్ కూరాడ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పక్కి వాసు, కార్యదర్శి కుప్పిలి రమేష్, ట్రెజరర్ బలివాడ నాగేశ్వరరావు, అమృత కలశం కో కన్వీనర్ ఆమిటి శ్రీరాములు, అదనపు కార్యదర్శి కొండవలస మధుసూదనరావు, పెద్దలు కొట్టు శంకరరావు తదితరులు పాల్గొన్నారు. వీరికి అభినందనలు



24) శ్రీకాకుళం జిల్లా శిష్ట కరణం సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ కే మహంతి గారి ఆధ్వర్యంలో రెండు పేద కుటుంబాలకు సంక్రాంతి సంబరాలలో భాగంగా నిత్యవసర సరుకులు అందించడం జరిగినది.





నోట్ - మాకు అందినంత వరకు ప్రచురణ జరిగింది , ఇంకా ఏమైనా మిస్ అయ్యితే దయచేసి ఓ ] పంపగలరు .

*సేకరణ -సదాశివుని లక్ష్మణ్ రావు & జె . వి . చంద్రబాబు*

*సంకలనం - జె . వి . చంద్రబాబు*

# సమాజ వార్తవాహిని

## గణతంత్ర వేడుకల్లో శిష్టకరణాలు

1) సాలూరు డాక్టర్ వాడాడ గనేశ్వర రావు గారు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి మీట్ యట్ హోమ్ కార్యక్రమంలో విజయవాడ లో.



2) కె. శ్రీనివాసరావు ED SC కార్పొరేషన్ & DSCDO (FAC) మహబూబాబాద్ 2026 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ నుండి ఉత్తమ జిల్లా అధికారి ప్రశంసా పత్రం అందుకున్నారు.



3) శ్రీ డబ్బీర్ ప్రభాకర్ రాయపూర్ వారు, ఖరగ్పూర్ లో తను చదువుకున్న తెలుగు విద్యాపీఠం హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జండా వందనం చేశారు. అంతేకాక ఇప్పటి పిల్లలకు ఎంతో స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసి ప్రశంసలు అందుకున్నారు.






4) కృష్ణాజిల్లా మచిలీపట్నం పోలీసు పరేడ్ గ్రౌండ్ వద్ద గణ తంత్ర వేడుకలు మరియు వివిధ సేవా పురస్కారాలు అందించే కార్యక్రమంలో భాగంగా, సామాజిక సేవారత్న మరియు మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీనివాస్ వీణం వారికి పి4 బంగారు కుటుంబాలు స్వీకరణలో జీరో పావర్టీ మార్గదర్శిగా గుర్తించి అరుదైన గౌరవంతో, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ IAS వారు మరియు కృష్ణాజిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు IPS వారి చేతులు మీదుగా, వివిధ హోదాలలో గల జిల్లా అధికారుల వారి సమక్షంలో, దుశ్శాలువతో సత్కరించి, విలువైన బహుమతితో పాటు ధృవీకరణ పురస్కారం అందచేయడం జరిగినది.



5) విజయనగరం జిల్లా విద్యా శాఖధికారి కార్యాలయంలో సూపర్ ఇంటెండెంట్గా గా పని చేయుచున్న శ్రీ బెహరా మధుసూధన రావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నందుకు అభినందనలు తెలియజేస్తున్నాం.



6) 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా PSHMA రాష్ట్ర అధ్యక్షుడు బలివాడ ధనంజయరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



7) విజయనగరం జిల్లా కేంద్రం లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో కలెక్టర్ గారి చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్నారు మన శిష్ట కరణం ఉద్యోగి శ్రీ బెహరా అవినాష్, సీనియర్ అసిస్టెంట్, జిల్లా విద్యాశాఖ కార్యాలయం.



గౌరవం పొందిన ఇతర ప్రముఖులు::

8) విజయనగరంజిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న శ్రీ బెహరా మధుసూదనరావు గారు ఉత్తమఉద్యోగిగా విజయనగరం జిల్లా కలెక్టరు గారిచేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

9) పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జిల్లాకలెక్టర్ గారి చేతులమీదుగాప్రశంసాపత్రం అందుకున్న శ్రీ బెలగాం భీమేశ్వరరావు.

10) పార్వతీపురం మన్యం జిల్లా పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శ్రీ సాలూరు సతీష్ కుమార్ గారు కలెక్టర్ గారి చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు.

11) విశాఖపట్నం జిల్లాకలెక్టరుగారి చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందుకున్న శ్రీమతి గర్భాం సంధ్యారాణి, అసిస్టెంట్ డిస్ట్రిక్టు సెక్రటరీ- భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, వీరికి అభినందనలు.

12) అనకాపల్లి జిల్లా కలెక్టర్ గారి చేతులమీదుగా ఉత్తమఉద్యోగి గా ప్రశంసాపత్రం అందుకున్న శ్రీ వి విజయేంద్ర గారు, పి. యే టు ఈఈ, పంచాయితీరాజ్ . వీరికి అభినందనలు.

# సమాజ వార్తవాహిని

## రాజకీయ రంగంలో శిష్టకరణాలు

1) 1/1/2026 నాడు ప్రముఖులు, గౌరవ కేంద్ర మంత్రివర్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీ కూన రవికుమార్, శ్రీమతి గుండ లక్ష్మీదేవి, డా ధర్మాన కృష్ణ చైతన్య, శ్రీ బగ్గు రమణమూర్తి, శ్రీ గొండు శంకర్, శ్రీ మొదలవలస రమేష్ గారికి శిష్టకరణం సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.



2) ఆమదాలవలస శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ బి. వి. ఎస్. ఎన్. మూర్తి ఆధ్వర్యంలో గౌరవ ఆమదాలవలస నియోజకవర్గ ఎం. ఎల్. ఎ. శ్రీ కూన రవి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శిష్టకరణ సభ్యులు బి. మహేష్ గారు (ప్రధాన కార్యదర్శి), ఎం. రవీంద్ర బాబు, కె. ప్రహ్లాద రావు, బి. వి. పార్వతీశం, కె. వి. రాజారావు, కె. రామారావు, బి. దామోదర్ పట్నాయక్, వి. రామకృష్ణ, కె. వి. రమణ మూర్తి.




3) 2026 జనవరి 2వ తేదీన మచిలీపట్నంలో, గౌరవనీయులైన రాష్ట్ర మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర సీనియర్ టీడీపీ నాయకులు సతులూరి నాంచారయ్య (76) భౌతికకాయానికి నివాళులర్పించారు. తీరికలేని కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ, నాంచారయ్య మరణవార్త విన్న వెంటనే మంత్రి హుటాహుటిన పట్టణానికి చేరుకున్నారు. నాంచారయ్య మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆయన అభివర్ణించారు. ప్రగాఢ గౌరవాన్ని చాటుతూ, మంత్రి శ్రీ అక్కుమహంతి రాజాతో కలిసి స్వయంగా పాడె మోశారు మరియు అంత్యక్రియలను పర్యవేక్షించారు, తద్వారా పార్టీ కార్యకర్తలకు మరియు శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.



4) తెలుగు తేజం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, రాజకీయంలో అత్యున్నత స్థాయికి చేరిన మహోన్నత శిఖరం, తెలుగు నాట తెలుగు జాతి గర్వించదగ్గ, అజరామరమైన కీర్తిని సంపాదించుకున్న అన్నగారు శ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా అవిలాల గ్రామపంచాయతీ తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులతో కలిసి నివాళులర్పించిన అవిలాల శ్రీధర్.





5) ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రేమసమాజంలో జిల్లా టీడీపీ ప్రెసిడెంట్ పట్టాభి మరియు లోడగల కృష్ణ (సెక్రటరీ ) తో కార్యక్రమం లో మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ తిలక్ పాల్గొనడం జరిగింది-



# కీర్తి కిరీటాలు

## శ్రీ శుభ బలరాం ట్రస్ట్ కి స్వామి వివేకానంద అవార్డు

12- 1- 2026 నాడు స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా విశాఖపట్నం జిల్లా లోని భీమిలి యువ తరంగ్ సంస్థ వారు స్వామి వివేకానంద అవార్డు2026 ను శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ సోషల్ సర్వీస్ ను గుర్తించి స్వామి వివేకానంద పేరు మీద అవార్డు2026 ను, ప్రశంసా పత్రాన్ని మన శిష్ట కరణం ప్రముఖులు ఆ ట్రస్ట్ చైర్మన్ , వెల్లంకి కి చెందిన శ్రీ పి వి వి ప్రసాద రావు పట్నాయక్ కి, గౌరవ భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు కుమారుడు శ్రీ గంటా రవి తేజ ఒక కార్యక్రమం లో అందించారు. వీరికి అభినందనలు




## సేవా రత్న, సాహిత్య కళా రత్న పురస్కారం అందుకున్న శ్రీధర్

మార్పు సంస్థ వారిచే వేమన విజ్ఞాన కేంద్రం, తిరుపతి నందు నిర్వహించబడిన జానపద సంక్రాంతి సంబరాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అవిలాల శ్రీధర్ చేయు అన్నదాన కార్యక్రమాలు మరియు సాంస్కృతి కార్యక్రమాలకు సేవ రత్న మరియు సాహిత్య కళా రత్న బిరుదులతో శాలువా, ప్రశంసా పత్రం, మెమెంటుతో ఘనంగా సన్మానించారు.




## APUS జనరల్ సెక్రటరీగా GTV ఎన్నిక

10-1-2026 నాడు మధురవాడ లో జరిగిన సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం (APUS) యొక్క విశాఖపట్నం జిల్లా కు ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన శ్రీ గండ్రేటి తిరుమల వెంకట (GTV) సుదర్శన్ పట్నాయక్.




## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా శ్రీ చంద్రమౌళి

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా శిష్టకరణం సీనియర్ నాయకులు, రాష్ట్రబీజేపీలో అత్యున్నత పదవులు అలంకరించిన శ్రీ పట్నాయకుని ఫణీంద్ర కుమారుడు, యువకుడు, నిత్య కృషీవలుడు, సిన్సియర్ & సీనియర్ అడ్వకేట్ అయిన శ్రీ పట్నాయకుని చంద్రమౌళి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ - హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా నియమితులయిన అయినందుకు వారికి అభినందనలు.



## స్రవంతి జ్ఞాపక శక్తి అమోఘం... రికార్డులు సొంతం

ముదురవాడలో ఆక్సెంట్ జూనియర్ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి కూరాడ స్రవంతి రికార్డుల పంట పండిస్తున్నారు.

సాధనంతో ఆత్మవిశ్వాసం తోడవుతుంది. రికార్డులు సృష్టించి ముందుకు సాగుతున్నారు. తనకంటూ ఇష్టమైన కెమిస్ట్రీ విభాగంలో పీరియడిక్ టేబుల్ మూలంకలో పట్టికలు లోని 118 మాయ చేసి అవార్డులు ప్రశంసలు సొంతం చేసుకుంటున్నారు. 118 మూలకాలను 44 సెకన్లలో, రివర్స్లో 47 సెకన్లలో, కోడిగుడ్డపై అవే మూలకాలు రాసి గత మూడేళ్ళ గా జాతీయం అంతర్జాతీయ రికార్డ్స్ చేసుకున్నారు.

విద్యార్థులకు స్ఫూర్తిగా ఆమె విజయాలు సాధిస్తున్నానని, ఆ సాధన ఆపరేషన్ వెనక ఎన్నో సంవత్సరాల కట్టిన సాధనం ఉందని ఆమె చెబుతున్నారు స్రవంతి.

సాధించిన రికార్డులు:


జ్ఞాపకశక్తి అమోఘం.. రికార్డులు సొంతం..

పీఎంపాలెం, న్యూస్ టుడే: మదురవాడలోని ఓ జూనియర్ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు కూరాడ స్రవంతి(36) రికార్డుల పంట పండిస్తున్నారు. లక్ష్య సాధనకు ఆత్మవిశ్వాసం తోడవడంతో రికార్డులు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. తనకు ఎంతో ఇష్టమైన కెమిస్ట్రీ విభాగంలో పీరియాడిక్ టేబుల్(మూలకాల పట్టిక)లోని 118 మూలకాలతో మాయ చేసి అవార్డులు, ప్రశంసలు సొంతం చేసుకుంటున్నారు. 118 మూలకాలను 47 సెకన్లలో,

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో అధ్యాపకురాలు స్రవంతి

రివర్స్‌లో 44 సెకన్లలో చెప్పడం, కోడిగుడ్డుపై అవే మూలకాలను రాసి గత మూడేళ్ళుగా జాతీయ, అంతర్జాతీయ రికార్డులు కైవసం చేసుకున్నారు.

■ విద్యార్థులకు స్ఫూర్తి నిచ్చేలా..: అధ్యాపకురాలిగా ఉంటూ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా ఆమె విజ... యాలు సాధిస్తున్నారు. ఈ అసాధారణ ... జ్ఞాపకశక్తి వెనక ఎన్నో సంవత్సరాల ... కఠిన సాధన ఉందని ఆమె చెబుతు... న్నారు. ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా ... రికార్డులు దక్కించుకునేందుకు పోటీ పడ... తానని చెబుతున్నారు కూరాడ స్రవంతి.


■ సాధించిన రికార్డులు ఇలా..:
★ పీరియాడిక్ టేబుల్‌లోని 118 మూలకాలను 47 సెకన్లలో రివర్స్‌లో చెప్పడం ద్వారా 2025లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్' అవార్డును సొంతం చేసుకున్నారు. ★ కోడి గుడ్డుపై 118 మూలకాల సింబల్స్ కేవలం 3 నిమిషాల 16 సెకన్లలో రాయడంతో 2024లో 'ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, కలామ్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించారు. ★ 118 మూలకాలను 44 సెకన్లలో చెప్పడంతో 2023లో 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సాధించారు.
★ ఇవే కాకుండా ఓఎంజీ, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సైతం ఆమెను వరించాయి.

పీరియాడిక్ టేబుల్స్ లోని 118 మూలకాలను 47 సెకన్లలో రివర్స్లో చెప్పడం ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకమైనా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ లో చోటు సొంతం చేసుకున్నారు . కోడిగుడ్డు పై 118 మూలకాల సింబల్ ను కేవలం 3 నిమిషాల 18 సెకండ్స్ లో 2024 లో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, కలాం బుక్ ఆఫ్ రికార్డ్స్ లలో చోటు సంపాదించారు.

ఇవే కాకుండా ఓఎంజీ, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా ఆమెను వరించాయి.

# కీర్తి కిరీటాలు

## నెక్స్ట్ జెన్ ఎస్‌సిఎం సమ్మిట్‌లో పుస్తకావిష్కరణ













నెక్స్ట్ జెన్ SCM సమ్మిట్ 2026లో ఆవిష్కరించబడిన ఈ మైలురాయి పుస్తక ఆవిష్కరణ, భారతదేశం యొక్క తెలివైన, సాంకేతికతతో నడిచే మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న గిడ్డంగి వైపు ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది.

జనవరి 16, 2026న ముంబైలో జరిగిన ప్రతిష్ఠాత్మక నెక్స్ట్ జెన్ SCM సమ్మిట్ 2026లో "ఇండియాస్ వేర్‌హౌసింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ - ది ప్లేబుక్ ఫర ఇండియాస్ నెక్స్ట్-జెన్ వేర్‌హౌసింగ్ లీడర్స్" అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం ద్వారా శ్రీ బిఆర్ బాబు ఒక ముఖ్యమైన ప్రొఫెషనల్ మైలురాయిని సాధించారు.

ఈ పుస్తకం దశాబ్దాల ఆచరణాత్మక అనుభవం నుండి తీసుకోబడిన ఆచరణాత్మక పరిశ్రమ అంతర్దృష్టులను అందిస్తుంది మరియు భారతదేశంలో ఆధునిక గిడ్డంగి పరిణామంపై సమగ్ర దృక్పథాన్ని అందిస్తుంది. ఇది టెక్నాలజీ స్వీకరణ, ఆటోమేషన్, స్థిరత్వం, డిజిటల్ పరివర్తన మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సరఫరా గొలుసు పద్ధతులు వంటి కీలక రంగాలను కవర్ చేస్తుంది.

ఈ శిఖరాగ్ర సమావేశంలో, శ్రీ బాబు ఈ క్రింది సెషన్‌లో ప్యానెల్ స్పీకర్‌గా కూడా పాల్గొన్నారు:

"ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్ & వేర్‌హౌస్ 5.0 –స్వయంప్రతిపత్తి, రోబోటిక్స్ & ది హ్యూమన్–AI ఇంటర్‌ఫేస్."

ఈ ప్యానెల్ స్మార్ట్ వేర్‌హౌస్ పర్యావరణ వ్యవస్థలు, రోబోటిక్స్-ఆధారిత కార్యకలాపాలు, స్వయంప్రతిపత్తి లాజిస్టిక్స్, AI-ఆధారిత నిర్ణయం తీసుకోవడం మరియు తదుపరి తరం సరఫరా గొలుసులను రూపొందించడంలో మానవ-AI సహకారం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతపై లోతైన చర్చలు నిర్వహించింది.

ఈ పుస్తకం సరఫరా గొలుసు నిపుణులు మరియు IIM ముంబై విద్యార్థుల నుండి బలమైన ప్రశంసలను అందుకుంది, వారు దాని కంటెంట్ యొక్క ఔచిత్యం, ఆచరణాత్మకత మరియు లోతును గుర్తించారు - ముఖ్యంగా భారతదేశ గిడ్డంగుల పరివర్తన ప్రయాణం యొక్క దాని వివరణాత్మక కవరేజ్.

ఈ కార్యక్రమంలో పరిశ్రమ నాయకులు, విద్యావేత్తలు మరియు యువ నిపుణులు ఉత్సాహంగా పాల్గొన్నారు, భారతదేశం యొక్క భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న లాజిస్టిక్స్ మరియు వేర్‌హౌసింగ్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో జ్ఞాన భాగస్వామ్యం, నిరంతర అభ్యాసం మరియు సామర్థ్య అభివృద్ధి యొక్క కీలక పాత్రను బలోపేతం చేశారు.

## ఎంజీఐ ఆల్ స్టార్స్‌లో భారతదేశ ప్రతినిధిగా మిస్ సంజన




భారతదేశం నుండి MGI ఆల్ స్టార్స్ (1వ ఎడిషన్) ప్రతినిధిగా మిస్ సంజా శేఖరమంత్రి అధికారిక ధృవీకరణ పొందారు. ఆమె థాయిలాండ్‌లో జరిగే మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

23 ఏళ్ల సంజన, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్, ఫ్యాషన్ మోడల్, బాడీ పాజిటివిటీ అడ్వకేట్ మరియు బ్యూటీ క్వీన్. ఆమె గూగుల్, ఆపిల్, పెప్సి మరియు యునైటెడ్ కలర్స్ ఆఫ్ బెనెటన్ వంటి ప్రపంచ బ్రాండ్‌లతో పనిచేశారు, ఈ అనుభవాలు ఆమెకు అందం మరియు ప్రపంచ సాంస్కృతిక ప్రభావంపై ఆమె అవగాహనను రూపొందించాయి. ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్‌లో ఆమె డిగ్రీతో పాటు, ఆమె మరియు ఆమె బృందం NASA HERC 2021 పోటీలో సేఫ్టీ అవార్డును గెలుచుకున్నారు.

ఆమె భావాలు శరీర సానుకూలత మరియు చేరిక చుట్టూ తిరుగుతాయి, అవి రన్‌వేపై మరియు వెలుపల ఆమె ప్రయాణంలో ఆమె సమర్థించే విలువలు. ఆమె నినాదం "లుక్స్ మేటర్, ఎందుకంటే ప్రతి లుక్ అందంగా ఉంటుంది".

పోటీ శీర్షిక: మిస్ వెల్నెస్ వరల్డ్ 2025 (భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది)

ప్రాజెక్ట్: AARAMBH. ఆమె ప్రస్తుతం పేద పిల్లలు, వృద్ధాప్య గృహం మరియు స్థానిక జంతువుల ఆశ్రయంపై దృష్టి సారించిన NGOలతో కలిసి పనిచేస్తోంది. నిజమైన అందం సేవ, సానుభూతి మరియు ఇతరులను ఉద్ధరించడానికి సంకల్పంలోనే ఉందనే ఆమె నమ్మకాన్ని ఈ అనుభవాలు నిరంతరం బలపరుస్తాయి.

https://www.instagram.com/p/DSjgOA0gcm1/?igsh=eHRvNDM1Z2J3dTdh

దయచేసి లైక్ చేయండి, షేర్ చేయండి మరియు మద్దతు ఇవ్వండి.

లేఖ నుండి ఆమెకు శుభాకాంక్షలు. (ఆమె శ్రీ నరహరినాథ్ గారికి కూతురు వరస)

## శ్రీ నగేష్ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు యూనియన్ అధ్యక్షులుగా ఎన్నిక


సూర్య

17 Dec 2025 - Page 4

ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యూనియన్ జిల్లా అధ్యక్షునిగా నగేష్ కుమార్

విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 16 (మేజర్ న్యూస్): విజయనగరం జిల్లా ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు యూనియన్ జిల్లా అధ్యక్షునిగా మరుపల్లి నగేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ మంగళవారం తెలిపారు. పట్టణంలో నటరాజ్ కాలనీకి చెందిన ఈయన సుమారు 20 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా వివిధ హోదాల్లో పని చేశారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయుల వద్ద ఇప్పటికే మంచి పేరు ఉందన్నారు. ఈయన ఎంపికపై జిల్లాలో ఉన్న పలువురు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

Wish you happy new year

విశాలాంధ్ర

M.NAGESH KUMAR
M.SC,B.ED
DIST PRESIDENT
PRIVATE TEACHERS
LECTURES UNION
MEMBER : CHILD RIGHTS
LIFE MEMBER : RED
CROSS

విజయనగరం నటరాజ్ కాలనీలో చెందిన శిష్టకరణం ప్రముఖ విద్యావేత్త, గణితశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ మరుపల్లి నగేష్ కుమార్ గారికి, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు యూనియన్, విజయనగరం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందనలు. వీరు రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు, చైల్డ్ రైట్స్ సభ్యులుగా సేవలు చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ వీరికి మహానంది జాతీయ పురస్కారం ఇచ్చింది. హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు.

## కార్తిక్ కు ఏఐ మరియు డిజిటల్ ఇన్నోవేషన్ విభాగంలో ప్రథమ బహుమతి , ఎమ్మెల్యే చే సన్మానం

శ్రీకాకుళం జిల్లా కంచిలి పట్టణానికి చెందిన మన శిష్టకరణం యువకుడు శ్రీ పట్నాయకుని కార్తిక్ పట్నాయక్ ను గౌరవ స్థానిక ఎమ్మెల్యే శ్రీ బెందాలం అశోక్ గారు ప్రత్యేకంగా అభినందించారు. విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో సుమారు 5,000 వీడియోల మధ్య పోటీగా జరిగిన ఏఐ మరియు డిజిటల్ ఇన్నోవేషన్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి, 2025 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ యూత్ బ్రాండ్ అంబాసిడర్ గా ఎంపిక కావడంతో ఎమ్మెల్యే గారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్తిక్ పట్నాయక్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ ఘనత సాధించడం ద్వారా జిల్లా, మండలానికి గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్తిక్ పట్నాయక్ తండ్రి శివప్రసాద్ పట్నాయక్, బాబాయ్ దయానిధి పట్నాయక్, శిష్ట కరణం సంఘానికి చెందిన ప్రముఖులు మురళి పట్నాయక్ గారు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం



## సంపాదకీయం

# మంచిమాటతో మనసులను గెలవవచ్చు

సమస్త శిష్ట బంధువులకు "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

ఈ నెలలో చూస్తే సేవా కార్యక్రమాలు ఎక్కువ గానే జరిగాయి ఈ సేవా కార్యక్రమాల్లో శిష్టకరణ బంధువులకు మన వారిచే ఇతోధిక సాయం అందించారు. ఇది ఎంతో అభినందనీయం.

ఇటువంటి కొత్త ఒరవడి గత రెండు మూడు సంవత్సరాలుగా పెరిగింది. ఈ నెలలో సేవాకార్యక్రమ వివరాలు చాలా వరకు మేము మాకు అందిన సమాచారం ప్రకారం ఇవ్వడం జరిగినది. ముఖ్యముగా ఆరోగ్య సమస్యలతో సతమత అయ్యేవారికి ఈ సేవా కార్యక్రమాలు దేవుడు పంపిన దూతలు ఏమో !!! ఈ మార్పు మన వాళ్ళ లో రావడం ఎంతో ముదావహం . ఈ సంచిక లో మనవారి సేవాకార్యక్రమాలు చదివిన వారికి ఇంకా ప్రోత్సాకరంగా ఉండి, మిగతావారు కూడ ముందు మరింత సేవా సహాయ సహకారాలు అందించగలరు అని ఆశిస్తున్నాము.

ఇకపోతే మనము అందరము ఐక్యత.. ఐక్యత కావాలని.. ఐక్యత తో చేస్తే మన కుల బలం చూపించి మన వారి అభివృద్ధి కి దోహదపడుతుందని అంటాము. మన మనస్సు లో, ఆలోచనలో, ఆచరణ లో ఐక్యత కు ముందు భావన "మేము" ... మేము. అని రావాలి. సమిష్టి గ నలుగురు అన్ని పనులు పంచుకుని సంఘ సేవ చేయగలగాలి. ఇది ఆల్రెడీ కొన్ని అంతరాష్ట్ర సంఘాలలో, ఐక్యవేదిక, లేఖ టీం లో చూస్తున్నాము. ఇక్కడ ఎవరు గొప్ప నే తారతమ్యాలు లేకుండ వారికు ఇచ్చిన భాధ్యతలు, సహకారం తో నిర్వర్తిస్తారు. ఇక్కడ అందరు ఒకరి సహకారం ఒకరికి కావాల్సిందే ఏ కార్యక్రమం అయినా విజయవంతం చేయడానికి. ఈ కలయిక, సమస్త శిష్టకరణాలు ఒక గొడుగు కింద రావాలంటే.. "నేను" అన్నది వదలాలి. ఎపుడు అయితే "మేము" అనుకుంటామో అందరూ కలుస్తారు. అదే "మేము" "మనది " అనే భావం దానికోసం "లేఖ" నించి కావాల్సిన సహాయ సహకారాలు ఉంటాయి. అందరూ ఒక తాటి పై రావడానికి ఒక వేదికను ఎరేంజ్ చేయడానికి ఐక్యవేదిక మరియు లేఖ తప్పకుండా కృషి చేస్తుంది.

కాల మహిమ ఎలా ఉంటుందంటే, కాలం కలిసి రాకపోతే తాడు కూడా పామై కరుస్తుంది.

అందువల్ల "నేనే" అన్న అహంకారంతో విర్రవీగవలసిన అవసరం లేదు, నేనే గొప్ప, నా వల్లనే అంతా జరుగుతుంది నా సంఘమే గొప్ప, నా పార్టీనే గొప్ప, మా నాయకుడే గొప్ప, మాదే అంతా అనే అహంకార విధానం వ్యక్తులకు అవసరం లేదు.

ఈ నేనే... అన్న మనం ఈ భూమికి అరువు గా వచ్చాం. కొన్నాళ్లకు ఈ భూమికే ఎరువు గా మారిపోతాం. ఈ మధ్యలో వరువు గా బతికేద్దాం.

మనం జీవితంలో అన్నీ కోల్పోయినా ఒకటి మాత్రం మనకోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

దాని పేరే భవిష్యత్తు.

మన కుల బంధువుల అందరికీ నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు.

"సర్వ శిష్టకరణ జన సుఖినోభవంతు"

*-జన్నుమహంతి వెంకట చంద్రబాబు*
*ప్రధాన సంపాదకులు*
*ప్రధాన సంపాదకులు-లేఖ , SKIV సభ్యులు*

## ముఖాముఖీ

# రైల్వే తర్వాత.... ప్రవచనాల బండి

***నేటి ప్రపంచంలో అత్యంత సంతృప్తి చెందిన వ్యక్తులను మనం చాలా అరుదుగా చూస్తాము. పదవీ విరమణ తర్వాత, తన ప్రవచనాలు మరియు పేదలకు సేవ చేయడం ద్వారా ఆధ్యాత్మికతను జ్ఞానోదయం చేయడానికి తన సమయాన్ని మరియు శక్తిని పూర్తిగా అంకితం చేసిన అలాంటి వ్యక్తిని లేఖ భువనేశ్వర్‌లో చూసింది. మన కమ్యూనిటీ అసోసియేషన్‌కు ఆయన చేసిన సేవలు కూడా గుర్తించదగినవి. మీరు జె.సి. పట్నాయక్‌ను గుర్తుంచుకునే ఉంటారు. అవును, ఆయన జక్కువ చక్రవర్తి పట్నాయక్. ఆయన మన ఇంటర్వ్యూలో ఏమి చెబుతారో విందాం.***

***మీ కెరీర్ గురించి పంచుకోండి***

నేను బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ గ్రాడ్యుయేట్ని. 1973లో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ (RRB) పోటీ పరీక్ష రాయడం ద్వారా నాకు రైల్వే ఉద్యోగం వచ్చింది. నేను ఈస్ట్ కోస్ట్ రైల్వేలో నా కెరీర్‌ను మొదలు పెట్టి 2013లో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ చేశాను. నాకు చాలాసార్లు ఉత్తమ కార్మికుడు అవార్డులు వచ్చాయి. నేను ఎల్లప్పుడూ విధిని దేవుడిగా భావించాను.

***మీ పదవీ విరమణ తర్వాత మీ కార్యకలాపాలను వివరించండి.***

నేను 2019 సంవత్సరం నుండి భువనేశ్వర్ శిష్టకరణం అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా ఉన్నాను. మేము క్రమం తప్పకుండా సమావేశాలు, కార్తీక వన భోజనాలు మరియు వివాహ కార్యకలాపాలను నిర్వహిస్తాము. భువనేశ్వర్‌లో జరిగిన అఖిల భారత శిష్టకరణం అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించడంలో నేను చాలా చురుకైన పాత్ర పోషించాను మరియు కార్యక్రమాన్ని విజయవంతం చేసాను.

నేను సత్య సాయి సంస్థతో దాని సేవా దళ్‌గా అనుబంధం కలిగి ఉన్నాను. నేను మొదట నా రక్తదానం చేయడం ద్వారా అనేక రక్తదాన శిబిరాలను నిర్వహించాను. నేను వైద్య శిబిరాలను కూడా నిర్వహించాను. నేను బాలవికాస్‌కు ఉత్తమ గురువును, వారు వేదమంత్రాలను నేర్చుకునేలా చేస్తున్నాను.

నా పదవీ విరమణ తర్వాత, ఒక రోజు రైల్వే ప్లాట్‌ఫామ్‌లపై తిరుగుతున్న పిల్లలకు విద్యను అందించాలని అనుకున్నాను. నా సొంత ఖర్చులతో కొంతమంది పిల్లలకు విద్యను అందించడంలో నా ట్రైల్స్ విజయవంతమయ్యాయి.

***మీరు భగవద్గీత ప్రచారంలో మునిగిపోయారు. దాని గురించి మాకు చెప్పండి.***

నేను చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులను ఏ పనిలోనూ పాల్గొనకుండా కనుగొన్నాను. కాబట్టి, భగవద్గీత మరియు భాగవతం బోధించడం ద్వారా వారి మనస్సులను ఆధ్యాత్మికత వైపు మళ్లించడానికి నేను ఒక కార్యక్రమాన్ని రూపొందించాను. నేను నా కొడుకు స్వస్థలమైన శ్రీకాకుళంకు ప్రతిరోజూ వెళ్ళినప్పుడల్లా, ఉదయం 10.30 నుండి 11.30 గంటల మధ్య సత్య సాయి మందిరంలో నా ప్రవర్తనలు ఇస్తాను. నా మంచి ఆలోచనలు విజయవంతం కావడం పట్ల నేను సంతోషంగా ఉన్నాను, 30 నుండి 40 మంది నా అనుచరులుగా ఉండటానికి మోటివేట్ చేయగలిగాను.



700 శ్లోకాలలోని గొప్ప మరియు విలువైన భగవద్గీత గురించి సర్వశక్తిమంతుడి కోరికలను నేను ప్రతిరోజూ ప్రవర్తనల ద్వారా ప్రచురిస్తున్నాను. ఇప్పుడు నేను అదే నా యు-ట్యూబ్ ఛానల్ "జక్కువ చక్రపాణి పట్నాయక్"లో కూడా ప్రసారం చేస్తున్నాను, దీనిని గూగుల్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు. నా ఛానెల్‌కు వేల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారని చెప్పడానికి నేను సంతోషంగా ఉన్నాను. ఇప్పటివరకు, నేను 6 షట్కాలుగా లెక్కించబడే భగవద్గీత శ్లోకాల యొక్క 700 ఆడియో క్లిప్‌లు మరియు 150 వీడియో క్లిప్‌లను సృష్టించాను. 20.12.2025న హైదరాబాద్‌లో లేఖ నన్ను 'లేఖ డిజిటల్ ప్రచార రత్న అవార్డు'తో సత్కరించింది.

| | | |
|---|---|---|
| తండ్రి | : | దివంగత జక్కువ సత్యనారాయణ |
| తల్లి | : | దివంగత సుభద్ర |
| కొడుకు | : | J.R. పట్నాయక్ |
| కూతురు | : | రాజేశ్వరి |
| స్వస్థలం | : | గరివిడి, విజయనగరం జిల్లా. |

***కరోనా తీవ్ర స్థాయిలో ఉన్న సమయంలో మీ సామాజిక లక్ష్యం గురించి మాకు తెలిసింది. దాని గురించి మాకు చెప్పండి.***

మేము వైద్యుల ద్వారా ఆన్‌లైన్ కరోనా జాగ్రత్తలను నిర్వహించాము. కరోనా పాజిటివ్ రోగులతో మాకు మంచి ఫాలోఅప్ ఉంది. V నుండి X తరగతుల వరకు పిల్లలు వ్యాస రచన, పాటలు & డ్రాయింగ్ పోటీలు వంటి ఆన్‌లైన్ కార్యకలాపాలలో పాల్గొన్నారు మరియు బహుమతులు కూడా పొందారు.

***మన సమాజానికి మీ సందేశం***

ఎల్లప్పుడూ సహాయం చేయండి, కానీ ఎప్పుడూ బాధించకండి. మన ఆలోచనలు ఎల్లప్పుడూ దేవుని కోరిక మేరకు మంచి మార్గంలో ఉండాలి.

***జె.సి. పట్నాయక్ గారు తనకున్న దానితో అత్యంత సంతృప్తి చెందిన వ్యక్తి. కొడుకు, కూతురు ఇద్దరూ వివాహం చేసుకున్నారు. ఆయన కుమారుడు ఆర్ఆర్‌బి పోటీ పరీక్షలో తన మొదటి ప్రయత్నంలోనే భారతీయ రైల్వేలలో ఇంజనీర్‌గా అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. లేఖ అవార్డు ప్రదానోత్సవంలో, శిరోమణి అవార్డులు ప్రదానం చేసినప్పుడు ఆయన వేదాల నుండి రుద్ర స్తోత్రం పఠించారు, మృతుడి కోసం ప్రార్థించారు మరియు అవార్డు అందుకున్న మృతుడి కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఇది ఈ కార్యక్రమానికి ఒక ముఖ్య ఘట్టం. లేఖ ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని మరియు సేవ చేయాలని కోరుకుంటుంది.***

*--జె.వి. చంద్రబాబు ఇంటర్వ్యూ చేశారు*

*--మంత్రి నరసింహారావు సంకలనం చేశారు*

# బహిరంగ వేదిక

## పండుగ ఒక రోజు కాదు... ఒక ఎమోషన్

భారతీయ పండుగలు కేవలం సంప్రదాయ వేడుకలు మాత్రమే కావు, అవి పిల్లల మానసిక, భావోద్వేగ, మేధో వికాసానికి పునాదులు వేసే జీవన పాఠశాలలు. అందుకే పండుగలు వస్తే మనసు బాల్యానికి వెళ్లిపోతుంది. 'సందళ్లే...సందళ్లే...సందళ్లే' అంటూ సంక్రాంతి పాట వినిపించినా హృదయం మరిసిపోతుంది.

ఎందుకంటే పండుగ రోజు కాదు ఒక ఎమోషన్, రంగుల హోలీ నుంచి వెలుగుల దీపావళి వరకు ప్రతి పండుగ ఒక\ప్రత్యేక సందేశాన్ని అందిస్తుంది. నేటి పోటీ, ఒత్తిడి, ఒంటరితనం మధ్య పెరుగుతున్న పిల్లలకు పండుగలు ఒక గొప్ప ఎమోషనల్ బూస్టర్ లాంటివి. మన సంస్కృతిలో ప్రతి సందర్భాన్ని పండుగగా మార్చుకోవడం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం - మనుషులను కలపడం, బంధాలను బలోపేతంచేయడం.

సంక్రాంతి ఊరంతటినీ ఒక్కటిగా చేస్తుంది. దసరా ఆత్మీయతను పెంచుతుంది. దీపావళి వెలుగులు అనుబంధాలను ప్రకాశింపజేస్తాయి. మతాలకు అతీతంగా అన్ని పండుగలు కుటుంబాల మధ్య బంధాలను బలపరుస్తాయి. ఈ మానసిక ప్రయోజనాలను నేటితరం మరింతలోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

పిల్లల వికాసంలో ఎందుగల పాత్ర, కుటుంబ అనుబంధాలు - భద్రతా భావం. పండుగల వేళ బంధుమిత్రులంతా కలుసుకోవడం వల్ల పిల్లలలో ఒంటరిన తగ్గి భద్రతా భావం పెరుగుతుంది. పెద్దల ఆశీస్సులు, కుటులకు సాన్నిహిత్యం వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. సామాజిక నైపుణ్యాలు, పండుగ పనుల్లో పాల్గొనడం, అతిథులకు మర్యాద చేయడం, ఇతర పిల్లలతో కలిసి ఆడుకోవడం వల్ల కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్ అభివృద్ధి చెందుతాయి. బాధ్యత, సహకారం సహజంగా అలవడతాయి.

జీవిత పాఠాలు..

ఉగాది లోని తీపి వగరు చేదుల కలయిక జీవితంలో కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే పాఠాన్ని నేర్పుతుంది. ఇదిపిల్లల్లో భావోద్వేగ నియంత్రణను పెంచుతుంది.

నైతిక విలువలు..

పండుగల వెనుక ఉన్న పురాణ గాథలు ధర్మం, సత్యం, ధైర్యం వంటి విలువలను పిల్లల మనసుల్లో నాటుతాయి. చెడుపై నుండి గెలిచిన సానుకూల దృక్పదాన్ని పెంపొందిస్తుంది.

మేధో వికాసానికి పండుగలు..

దీపావళికి దీపాలు తయారు చేయడం, వినాయక చవితికి మట్టి పత్రిమలు చేయడం వంటి పనులు పిల్లల్లో సృజనాత్మకత, తార్కిక ఆలోచననుపెంచుతాయి. పండుగ వినుట క్రమబద్ధత ద్వారా టైమ్ మెనేజ్మెంట్, ముందుచూపు అలవడతాయి. కథలు, పాటలు, శ్లోకాలు జ్ఞాపకశక్తి, పరిజ్ఞానాన్ని మెరుగుపరుస్తాయి.

పండుగలు అంటే కేవలం కొత్త దుస్తులు, పిండి వంటకాలు మాత్రమే కాదు. అవి మనసులను సంస్కరించే జీవనపాఠశాలలు, పిల్లలను కేవలం ప్రేక్షకులుగా కాకుండా వేడుకల్లో భాగస్వాములుగా చేస్తేనే వారి సంపూర్ణ మానసిక, సామాజిక, మేధోవికాసం సాధ్యమవుతుంది. పండుగ విరసినప్పుడల్లా మనసులు మురవాలి, జీవితాలు వికసించాలి.

*- డాక్టర్ కృష్ణ.*
*మానసిక నిపుణులు, లైఫ్ కోచ్*

## వాట్సాప్: ఉపయోగం లేదా దురుపయోగం?

వాట్సాప్ వాడుతున్నారా! మన మనసులోని భావాలను పదిమందితో పంచుకునే అత్యుత్తమ వేదిక వాట్సాప్. నిజంగానే మనం ఆ వేదకను అలానే ఉపయోగించుకుంటున్నామా? మనం ఏకకాలంలో అనేక గ్రూపుల్లో సభ్యులుగా ఉంటాము. ప్రతి గ్రూపుకీ ఓ నిర్దిష్టమైన పేరు, ఆ పేరుకి సంబంధించిన సభ్యులే ఉంటారు. ఉదాహరణకి కుటుంబ గ్రూపు, ఉద్యోగుల గ్రూపు, రాజకీయ గ్రూపు, వ్యాపార గ్రూపు, కులసంబంధ గ్రూపు, వివాహ పరిచయ గ్రూపు, భక్తిగ్రూపు ఇలా ఎన్నో వీటన్నిటిలో మనం సభ్యులం కావచ్చు. ఐతే మనం ఎటువంటి మెసేజీలు పెట్టాలన్నది ఆ గ్రూపు పేరు చూసి ఆ మెసేజ్ అందులో పెట్టొచ్చా లేదా అన్నది ఆలోచించాలి. కానీ మనం ఏం చేస్తున్నాం? అసలు మనకి మనం ఓ మెసేజ్ తయారు చేసి పెట్టడం లేదు. మనం ఉన్న గ్రూపుల్లో ఎవరో ఏదో మెసేజ్ పెడితే వెంటనే దాన్ని మళ్ళీ అదే గ్రూపుతో సహా మనం ఉన్న అన్ని గ్రూపుల్లో షేర్ చేసేస్తున్నాం. మనం ఎవరివో సర్టిఫికెట్ పోయింది దొరికింది, కిడ్నీలు ఉన్నాయి. ఉచితంగా ఆపరేషన్లు చేసేస్తున్నారు, ఇది తింటే ఏ జబ్బులు రావు, మోడీ ఫ్రీ మొబైల్ రీచార్జ్, సిల్వర్ జూబ్లీ సందర్భంగా గిఫ్ట్ లు ఇలా ఒకటేంటి ఎన్నో ఎన్నెన్నో వీటివల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయి. సైబర్ నేరాలు చాలా పెరిగిపోయాయి. మోసపోయామని తెలుసుకొనే లోపే మన మెసేజ్ చూసిన మరో పదిమంది ఇందువల్ల ఎంతోమంది తెలివైన సభ్యులు గ్రూపులనుండి వెళ్ళిపోతున్నారు. నిజానికి వారినుండి మంచి విషయాలు వస్తాయి. మనం గ్రూపుల్లో ఉన్నంత మాత్రాన రోజు ఆ గ్రూపులో ఏదో ఒకటి ఫార్వార్డ్ చేసేయాల్సిన పనిలేదు లేదా ఆ మెసేజ్ చాలా బాగుంది అనుకుంటే అది ఏ గ్రూపులో పెడితే బాగుంటుంది ఆలోచించాలి లేదా నచ్చినవారికి వ్యక్తిగతంగా పంపించుకోవచ్చు. ఆ గొప్ప వేదికను అలా ఉపయోగించుకుందాం, మరోలా భావించకండే...

*- గొడబ గౌరీప్రభాకర్ దాస్*

## మా ఊరి కరణం గారి కథ

మా ఊరి కరణం మా మంచివారు.
ధర్మరాజంటి వారు మా కరణం గారు.
తీర్పు చెప్పారంటే
ధర్మ ప్రభువులంటారు అందరూ.
ఉన్నంతలో దానధర్మాలకు కొదవలేదు.
మాట ఇస్తే కష్టమైనా నిలబడతారు.

కష్ట కాలం దాపురించె కరణం గారి
ఇంటికి.
కరణం గారు కన్ను మూసినారు.

పాపం పట్నాయురాలమ్మ
కన్నీరు మున్నీరుగా
రేయి పగలు ఏడ్చారు.
భగవంతుడా నేనెట్లు పెంచాలీ ఆరుగురి
పిల్లల్ని?
చీమల పుట్ట మీద నిప్పులు పోసావు
దేవుడా నాకేమి దారని
ఘోడు ఘొడున ఏడ్చారు.

నారు పోసిన వాడు నీరు పోయకమానడు.
పెద్ద బాబుకి నౌకరీ దొరికింది.
మంచోడు ఆ బాబు తండ్రి పేరు
నిలబెట్టారు.
అందర్నీ పెంచి పెద్ద చేశారు.
చదువులు చెప్పించి పెళ్లిళ్లు చేశారు.
ఆ బాబు నిండు నూరేళ్లు బ్రతకాలని
అందరూ అంటారు.

ఇది మా కరణం గారి ఇంటి కథ.

ఇట్లాంటి వారు ఎందరున్నారో ఈ
లోకంలో?
ఇది కరణాల మర్యాద.
కట్టుబాట్లకి వారుపెట్టింది పేరు.
ఇది కరణాల మర్యాద.
తల్లిదండ్రుల మాట నిలబెట్టడం, తోడ
పుట్టిన వారిని ప్రేమతో చూడడం,
కలిమి ఉన్నా లేకున్నా కలిసి మెలిసి
ఉండడం, కరణాల కుటుంబాలకే
చెల్లింది.
కుటుంబ మర్యాదలకు కరణాల కులము
పెట్టింది పేరు.

*- రచన: రాజేశ్వరి కప్పిలి*

# ఆలంబన క్షేత్రం

## డా. కనకరాజు అరికతోట విరాళాలు



1) ప్రతి సంవత్సరం కొత్త సంవత్సర రోజు లాగే, ఆలయాలకు, పురోహితులకు మరియు పండితులకు 2026-27 పంచాంగాలు 25 వితరణ జరిగింది.



2) చదువుకు పేదరికం అడ్డంకి కారాదు. నైర కళాశాల విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ అరికతోట కనకరాజు స్పష్టం చేసారు. ఈమేరకు తనవంతు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి, రాజాం ప్రాంతంలో 7వేలు వంతున అరుణోదయ సేవా సంస్థ రాజాం, ఆదరణ సేవా సంస్థ టెక్కలి ప్రాంతాల్లో ఆర్థిక సాయం అందజేసారు. టెక్కలిలో గత ఐదు సంవత్సరాలుగా తమ వంతు బాధ్యతగా సేవా సహకారాలు అందించడం జరుగు తుందని తెలిపారు. ప్రతి ఏడాది గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో తమ తల్లిదండ్రులు తరుపున కుర్మానపోలమ్మ చారిటబుల్ ట్రస్టు తరుపున ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని ఈ ఏడాది 18 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక సాయం అందచేయడం జరిగిందని డాక్టర్ అరికతోట కనకరాజు తెలిపారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులంతా ఆర్థికంగా వెనుకబడడమే కాకుండా తల్లిదండ్రులు సైతం లేక ఆనాదలుగా జీవనం సాగిస్తున్నారని వారి కోసం ఈ ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. అలానే అరుణోదయ సంస్థ నిర్వాహకులకు సైతం ఏడువేలు వంతున ఆర్థిక సాయం అందించడం జరిగిందని అరికతోట కనకరాజు వివరించారు.



3) డాక్టర్ అరికతోట కనకరాజు తల్లిదండ్రుల పేరు మీద శ్రీకాకుళంలోని కలెక్టర్స్ ఆఫీస్ రోడ్‌లోని వృద్ధాశ్రమంలో ఆహారం వితరణ.

4) 7 రోడ్లు jn వద్ద పేదలకు ఆహారం మరియు దుప్పట్లు. జగన్మోహనరావు జయంతి సందర్భంగా. జగన్మోహనరావు కి జన్మదిన శుభాకాంక్షలు.



5) హుడ్కో అంగన్‌వాడీ కేంద్రానికి పలకలు విరాళంగా ఇచ్చారు. ఏజీసీ, నైరాకు చెందిన విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ అరికతోట కనకరాజు గారు హుడ్కో 2&3 అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం కోసం పిల్లలకు 20 పలకలు మరియు బిస్కెట్లను విరాళంగా ఇచ్చారు. పలకలు అందుకున్న పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు, మరియు పిల్లలు విద్యలో రాణించాలని నేను ఆశిస్తున్నాను. సిబ్బంది శాంతి మరియు పార్వతి అంగన్‌వాడీ కార్యకర్తలుగా, హైమావతి మరియు ఈశ్వరమ్మ ఆయాలుగా అక్కడ ఉన్నారు. ప్రస్తుతం నమోదు చేసుకున్న 22 మంది పిల్లలకు మెనూ ప్రకారం ప్రతిరోజూ పాలు, గుడ్లు మరియు ఆహారం అందిస్తున్నారు. పాఠశాల అద్దె భవనంలో నడుస్తోంది.



6) డాక్టర్ అరికతోట కనకరాజు మరియు ఉమ, రిటైర్డ్ ప్రొఫెసర్, ఏజీసీ, నైరా, శ్రీకాకుళంలోని కృష్ణ పార్క్‌లో ఉన్న జెరాక్స్ సెంటర్ యజమాని శ్రీనివాసరావుకు రూ. 5000/- విరాళంగా ఇచ్చారు. జనవరి 19, 2026న షార్ట్ సర్క్యూట్ కారణంగా జెరాక్స్ దుకాణం కాలిపోయింది. అగ్నిప్రమాదం కారణంగా కంప్యూటర్, జెరాక్స్ మెషిన్, 3 కలర్ ప్రింటర్లు, ఇన్వర్టర్ మరియు బ్యాటరీతో సహా సుమారు రూ. 6 లక్షల విలువైన పరికరాలన్నీ కాలిపోయాయి. అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది మరియు అతను ఎక్కువగా ఈ జెరాక్స్ సెంటర్ ఆదాయంపైనే ఆధారపడి జీవిస్తున్నాడు. జెరాక్స్ సెంటర్‌ను తిరిగి నడపడానికి కొత్త కంప్యూటర్ కొనుగోలు చేయడానికి శ్రీనివాసరావుకు ఆర్థికంగా సహాయం చేయాలని నేను మన కరణం ప్రజలను, స్నేహితులను మరియు బంధువులను అభ్యర్థిస్తున్నాను. అతని ఫోన్ పే నంబర్ 7989134219. దయచేసి అతనికి సహాయం చేయండి.

## డాక్టర్ సురేష్ సేవలకు అవార్డులు




1) ప్రతిభ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అండ్ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వివిధ రంగాల్లో వివిధ వ్యక్తులకు అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. అందులో భాగంగా వైద్య సామాజిక సేవలు చేసినందుకుగాను సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబుకు "స్వామి వివేకానంద అవార్డు - 2026 " ఇచ్చి సత్కరించారు. ఇది డాక్టర్ సురేష్ బాబు చేసిన అనేక ఉచిత వైద్య సేవలకు మరియు వృద్ధాశ్రమ వైద్య సేవలు, గిరిజన గ్రామాల వైద్య సేవలు, చెవిటి మూగ పిల్లల వైద్య సేవలు నిరాశ్రయ వ్యక్తుల వైద్య సేవలు, అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను ఆయనను పై విధంగా సత్కరించడం జరిగింది. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ తన వైద్య సేవలు నిరంతరము అందుబాటులో ఉంటాయని ఎవరు ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. డాక్టర్ సురేషు ఈ అవార్డును తనకు ఎంపిక చేసినందుకు కార్యవర్గ సభ్యులకు ఫౌండర్ కేకే మూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

2) సెంట్ మదర్ తెరిసా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ రకాల వ్యక్తులకు వివిధ అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. అందులో భాగంగా సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబుకు వైద్య మరియు సామాజిక రంగంలో " సేవారత్న సంక్రాంతి పురస్కారము 2026 "అవార్డు ఇచ్చి ఘనంగా సన్మానించడమైనది. అవార్డు డాక్టర్ సురేష్ చేసిన ఉచిత వైద్య శిబిరాలకు వృద్ధాశ్రమ వైద్య సేవలకు, నిరాశ్రయ గృహాలు వైద్య సేవలకు, గిరిజన గ్రామాల వైద్య సేవలకు, అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ చలికాలంలో వచ్చే వివిధ వ్యాధుల పైన అనగా టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరము అతిసారము ,కడుపునొప్పి, వాంతులు ,విరోచనములు, మొదలగు వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు చెప్పారు. మరియు తనకు ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు పై సంస్థ కార్యవర్గానికి తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు

## అనాథలకు అంత్యక్రియలు చేయడం ఒక పుణ్యకార్యంగా బావిస్తాను - శివతేజ



అనాథలకు అంత్యక్రియలు చేయడం ఒక పుణ్యకార్యంగా బావిస్తానని, శ్రీకాకుళం మండలవీదికి చెందిన ప్రముఖ విశ్రాంత ఉపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉర్లం నవజీవన రావు కుమారుడు, సామాజిక సంఘ సేవకులు ఉర్లం శివతేజ పట్నాయక్ అన్నారు. సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ బంధువులు, కుటుంబ సభ్యులు లేని అనాథల మృతదేహాలకు మానవతా దృక్పథంతో అంత్యక్రియలు నిర్వహిస్తానని, ఇందులో సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు పాల్గొని సహాయమందించాలని పిలుపునిచ్చారు. చట్టపరమైన ప్రక్రియల తర్వాత దహనం లేదా ఖననం వంటివి చేస్తామని, ఇది మానవత్వానికి, దైవభక్తికి ప్రతీకగా నిలుస్తుందని, ఇప్పటికే నాకు సహకరిస్తున్న వారితో అనాథలకు అన్నదానం, ఉచిత ఆరోగ్యసేవలు, మందులు, వస్త్రాలు నుంచి అంత్యక్రియల వరకు, అనేక సేవలు అందిస్తున్నామని, గతంలో ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం చైర్మన్ పి.జగన్ మోహన్ రావు అంత్యక్రియలకు సహాయమందించారని గుర్తుచేశారు. పోలీసులు, బాటసారులు, లేదా ఆసుపత్రుల నుండి సమాచారం అందుకుంటానని, బంధువులు లేనివారికి కూడా గౌరవప్రదమైన వీడ్కోలు పలకడం మానవత్వమన్నారు. ధర్మం దైవానుగ్రహమని, అనాథలకు అంత్యక్రియలు చేయడం, నాకు జన్మనిచ్చిన తల్లితండ్రులకు ఋణం తీర్చుకోవటమేనన్నారు. ఈ మహోత్తర కార్యక్రమాలు సమాజంలో ఇతరులకు స్ఫూర్తినిస్తాయని, తద్వారా ప్రజల ద్వారా నిర్విరామ సేవలు కొనసాగించవచ్చాన్నారు. ఈ సేవలు శ్రీకాకుళం పరిసర ప్రాంతాల వరకు మాత్రమే కాకుండా, జిల్లా వ్యాప్తంగా విస్తరింపజేస్తామని, పూర్తి వివరాలకు 8790944902 చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.

# ఆలంబన క్షేత్రం

## రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం ద్వారా రూ. 50,000/- ఆర్థిక సహాయం.



కాకినాడ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డబ్బీరు శ్రీనివాసరావు గారి కుమారుడు 29 సంవత్సరాల యశ్వంత్ ని కాకినాడ అధ్యక్షులు రాజగోపాల్ పట్నాయక్, లలిత దంపతులు, రాష్ట్ర మహిళా అధ్యక్షులు సంయుక్త పట్నాయక్, ప్రసాద్ గారు, కుప్పిలి అమృతరావు, వాడాడ శ్రీనివాస్పాత్రో, శ్రీదేవి దంపతుల తో కలిసి పలామర్శించి యశ్వంత్ ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకొనే సమయం లో బ్రెయిన్ హేమరేజర్ కిడ్నీ ఫెయిల్యూర్ అయినట్టు చెప్పారు. ఆపరేషన్ అయిన నాటినుండి నేటివరకు హాస్పిటల్ ఖర్చు రోజుకి సుమారుగా లక్ష రూపాయలు అవుతుందని చెప్పిరి. ఇప్పటికి సుమారుగా 12,00000 పన్నెండు లక్షల రూపాయలు pay చేసినట్టు ఇంకా 1,84,000 రూపాయలు కట్టవలసి ఉందని ఇంకా ఎన్నిరోజులు కట్టాలో ఎంత ఖర్చు అవుతుంధో తెలియదని ఎంతో ఆవేదనతో చెప్పియున్నారు. అక్కడకి వెల్లినవారమంత వారి బాధను చూసి ఎంతగానో బాధ పడ్డాము. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజాగారి పిలుపు మేరకు కార్యవర్గం స్పందించి 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిరి. ఆ మొత్తాన్ని ప్రధానకార్యదర్శి అయిన నేనూ నాతోపాటు వచ్చిన మిగతా వారిమి శ్రీనివాసరావు గారికి అందించితిమి. వారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఎవరైనా దాతలు స్పందించి ఇవ్వదలచిన వారు యశ్వంత్ తండ్రిగారు అయిన డబ్బీరు శ్రీనివాసరావు గారికే నేరుగా phonepay చేయదలసినదిగా కోరుతున్నాము. ఫోన్ పే నంబర్ 8639720265.

*- డాక్టర్ ఎం సి హెచ్ ఎస్ గౌరీశంకరరావు,*
*ప్రధాన కార్యదర్శి రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం*
*ఆంధ్రప్రదేశ్ (275/2025)*

## బాసురి సేవా సంఘం ద్వారా ఆరోగ్య సహాయం



మా అబ్బాయి డబ్బీరు యశ్వంత్ ఆరోగ్యం బాగుండాలని ఆశిస్తూ, ట్రీట్మెంట్ నిమిత్తం మాకు శ్రీ బాసురి శ్రీనివాసరావు గారు వారి తండ్రి లేట్ శ్రీ బాసురి వెంకటరావు గారు పేరున పెట్టిన సేవా సంఘం విశాఖపట్నం నుండి మాకు 16151/- Phone pay ద్వారఅందినవి. ఈ సేవా సంఘం ద్వారా మాకు సహాయం అందించిన దాతలకు పేరు పేరు నా మా హృదయపూర్వక నమస్కారములు.

ఇట్లు, డబ్బీరు శ్రీసత్య శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులు.

## కాకినాడ సంఘం ద్వారా రు. 47,100/- విరాళం

కాకినాడ డిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా యశ్వంత్ తదుపరి చికిత్స కోసం 47,100/- శ్రీ డబ్బిరు శ్రీనివాస్ కి విరాళం అందించారు.

కాకినాడ జిల్లా కన్వీనర్ శ్రీ డబ్బిరు రాజగోపాల్, జిల్లా మహిళా కన్వీనర్ శ్రీమతి సంజుక్తా పట్నాయక్, శ్రీ పోలాకి రమణమూర్తి, శ్రీ సదాశివుని చలపతిరావు, వాడాడ శ్రీదేవి ఎన్ కుప్పిల్లి వసుధ, సదాశివుని కృష్ణశంకర్ పాల్గొన్నారు.





## పెడన గ్రామదేవత అన్న ప్రసాదం



కృష్ణాజిల్లా పెడన పట్టణంలో వేంచేసియున్న, మమ్ము కాచి కాపాడే మా అమ్మ, మా పెడన ప్రజల మేలు కోరే మా గ్రామదేవత, మా పైడమ్మ తల్లి అమ్మవారి అన్నప్రసాధం ది 03/01/26 న శనివారం ఉదయం 10 గం.. ల నుండి భక్తులందరికీ అందించే వితరణకి, పట్టణ పౌరునిగా, ఆమె బిడ్డలగా, మా కర్తవ్య నిర్వహణలో భాగంగా పెడన శాసన సభ్యులు గౌ శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ అన్న వారి పరిపాలన దక్షత మెండుగా ఉండాలని కాంక్షిస్తూ కీ శే వీణం పైడేశ్వర రావు రావమ్మ దంపతుల కుమారుడు, శ్రీనివాస్ వీణం, నాంచారమణి దంపతులు వితరణ కార్యక్రమానికి కూరకి కావాల్సిన 5 క్వింటాళ్ల (500కేజీల) మొత్తం వంకాయలు అమ్మ సేవగా భావించి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారికి అందించడం జరిగింది. ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో శాసన సభ్యులు వారికి, నా కుటుంబ సభ్యులకు అమ్మవారు అందించిన ఒక సేవా అవకాశం మాకు మహా భాగ్యంగా భావిస్తూ, ఆలయ చైర్మన్, కార్య నిర్వహణ అధికారి, కమిటి సభ్యులకు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలుపుటకు సంతోషిస్తున్నాము. జై పైడమ్మ తల్లి... జై పోతురాజు జై జై పైడమ్మ తల్లి.

*ధన్యవాదాలతో, శ్రీనివాస్ వీణం కుటుంబం.*

## శిష్టకరణం లిఫ్టింగ్ హాండ్స్ - 21వ మెడికల్ ఎమర్జెన్సీ ఈవెంట్

*శ్రీమతి సంజుక్త ప్రసాద్ రెఫరెన్స్ తో, కాకినాడ వాస్తవ్యులు, డబ్బీరు యశ్వంత్ అనే 29 సంవత్సరాల వయసు గల మన బంధువు, కిడ్నీలు ఫైలై, బ్రెయిన్ ప్రాబ్లం తో, కొంచెం ఇబ్బందికర పరిస్థితుల్లో ప్రస్తుతం కాకినాడ అపోలో హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న తరుణంలో, మన అడ్మిన్ మేడం గారికి విషయం తెలియడంతో, హాస్పిటల్ కి వెళ్లి ఆ అబ్బాయిని పరామర్శ చేసి తల్లిదండ్రులతో మాట్లాడిన తర్వాత, మెడికల్ రిపోర్ట్స్ కూడా పరిశీలించి ఇమ్మీడియట్లుగా సహాయం చేయాలని నిర్ణయించడం జరిగింది. యశ్వంత్ యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆల్రెడీ కొన్ని మన సంస్థలు అతనికి సహాయం చేయడం జరిగింది. కానీ అతను యొక్క చికిత్స కొరకు చాలా డబ్బు అవసరం పడటం వల్ల, పేద వారైన తల్లిదండ్రులు వాళ్ళ దగ్గర ఉన్న డబ్బును అంతా ఖర్చు పెట్టి చికిత్స చేయించారు. అయినప్పటికీ కూడా ఇంకా సుమారు 30 లక్షల వరకు అవసరం పడుతుందని డాక్టర్లు చెప్పడంతో, వారి అభ్యర్థన మేరకు మన లిఫ్టింగ్ హ్యాండ్ తరపునుంచి కూడా యశ్వంత్ కి మెడికల్ ఎమర్జెన్సీ కింద సహాయం చేయడానికి అడ్మిన్స్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కనుక దయచేసి మన గ్రూపులో సభ్యులందరూ కూడా మానవతా దృక్పథంతో కొంచెం తొందరగా స్పందించి, యశ్వంత్ కి ఆర్థికంగా సహకరిస్తారని ఆశిస్తూ, ఎప్పటిలాగే మీరు పంపించే అమౌంట్ మన అడ్మిన్ మేడం గారికి గూగుల్ పే/ ఫోన్పే ద్వారా పంపించవలసిందిగా కోరుతున్నాం.*

*- ఇట్లు అడ్మిన్స్*

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## JNTUKలో అవంటెల్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ప్రారంభించబడింది

జవహర్లాల్ నెహ్రూ టెక్నోలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (JNTUK) ఇంజనీరింగ్ కళాశాల లో ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అవంటెల్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి JNTUK వైస్ ఛాన్సెలర్ ప్రొ. సిఎస్ఆర్కెయు ప్రసాద్ మరియు అవంటెల్ లిమిటెడ్ సంస్థాపకుడు మరియు సిఎండీ డాక్టర్ ఎ విద్యాసాగర్ అతిథులుగా హాజరైనారు.

పరిశ్రమ-విశ్వవిద్యాలయ సహకారం యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ ప్రసాద్ నొక్కిచెప్పారు, ఇది విద్యార్థుల పరిశోధనా ఆసక్తిని పెంచడమే కాకుండా, నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం పరిశ్రమ యొక్క అవసరాన్ని కూడా తీరుస్తుందని అన్నారు. ఈ కేంద్రం విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ఆచరణాత్మక అనుభవాన్ని అందిస్తుంది. రక్షణ, ఏరోస్పేస్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగాలలో తన కృషికి అవాంటెల్ గుర్తింపు పొందిందని డాక్టర్ విద్యాసాగర్ పేర్కొన్నారు. JNTUK సహకారంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ యువతకు అవసరమైన శిక్షణ మరియు పరిశోధన అవకాశాలను అందిస్తుంది మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ బి లీలా కుమారి, విద్యార్థులు సిగ్నల్ ప్రాసెసింగ్ మరియు కమ్యూనికేషన్ రంగాలలో పరిశోధన ప్రాజెక్టులు మరియు ఆవిష్కరణ కార్యక్రమాలను చేపట్టగలరని నొక్కి చెప్పారు.





## 'వికసిత్ భారత్: హక్కుల పరిరక్షణ'

మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్: హక్కుల పరిరక్షణ' అనే అంశంపై విశాఖ పౌరగ్రంథాలయంలో మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మంత్రి శ్యాంప్రసాద్ ప్రసంగం చేశారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశాల్లో మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. అదనపు డీసీపీ(ట్రాఫిక్) కె. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మంత్రి శ్యాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత అదనపు ఎస్పీ దివాకర్, కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహనరావు, సన్ మూర్తి, పీకే జోష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.




## ఐక్యతతో శిష్టకరణ జాతి అభివృద్ధి

ఐకమత్యంతోనే శిష్టకరణ సామాజికవర్గం అభివృద్ధి సాధయ్మైందని శిష్టకరణ సంఘం రాష్ట్ర అధయ్క్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశవ్రరావు అన్నారు. నగరంలోని చైతన్య కళాశాల సమీపంలో ఉన్న శిష్టకరణ సంఘం సామాజిక భవనంలో నగర శిష్టకరణ నూతన కారయ్వర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉమామహేశవ్రరావు మాట్లాడుతూ శిష్టకరణ సామాజిక వర్గానికి ఓబీసీ సాధనే లక్ష్యంగా అందరమూ కలసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఓబీసీ సాధనకు గత పదేళ్లుగా పార్లమెంటులో, ఎన్సీబీసీ కమిషన్తో పోరాడుతున్నామని తెలిపారు. శిష్టకరణ సామాజికవర్గ సమసయ్ల పరిష్కారానికి పర్తీ ఒకక్రూ చితత్శుద్ధితో పనిచేయాలని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి విదయ్, వైద్యం తదితర విషయాల్లో చేయూత అందించి తోడ్పాటు ఇవ్వాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పర్భుత్వం చొరవ తీసుకొని శిషట్కరణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని శిష్టకరణ సంఘం జిల్లా పర్ధాన కారయ్దర్శి సదాశివుని కృష్ణ కోరారు. జిల్లా గౌరవాధయ్క్షులు బలివాడ మల్లేశవ్రరావు మాట్లాడుతూ సంఘ భవనంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శికష్ణా కారయ్కర్మాలు నిరవ్హించాలని సూచించారు. జిల్లా అధయ్క్షులు డబ్బీరు శ్రీనివాసరావు (వాసు) మాట్లాడుతూ శిష్టకరణ సంఘ భవనంలో పేదలు, మధయ్తరగతి వారు నిరవ్హించుకునే వివాహ, ఇతర కారయ్కర్మాలకు స్వల్ప చార్జీలు వసూలు చేసి వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. నగర అధయ్క్షులుగా ఆర్వీఎన్ శర్మ మాట్లాడుతూ తవ్రలోనే నూతన కారయ్వర్గంతో విస్తృత సమావేశం ఏర్పాటు చేసి నగరంలో చేపటట్నున్న కారయ్కర్మాలపై కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. సెకర్టరీ వినోద్కుమార్ మాట్లాడుతూ శిష్టకరణ సామాజికవర్గ అభివృద్ధికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ సామాజికవర్గంలో నిరుపేద ఉతత్మ విద్యార్థులను గుర్తించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన నగర శిష్టకరణ కారయ్వర్గ సభ్యులను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి నూతన కారయ్వర్గంతో పర్మాణ స్వీకారం చేయించారు. ఈ కారయ్కర్మంలో విశాఖ డీఆర్ డీఓ బలివాడ దయానిధి, రిటైర్డ్ ఆర్డీఓ సాలూరు వెంకటేశవ్రరావు, డాకట్ర్ కనకరాజు, నగర మాజీ అధ్యక్షులు, బెహరా రామచందర్రావు, కోశాధికారి బలివాడ శివపర్సాద్ లు పాల్గొన్నారు

*- భరత్ వికాస్.*



## సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

# శ్రీకాకుళం నగర శిష్టకరణ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

శ్రీకాకుళం నగర శిష్టకరణ సంక్షేమసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీ ఆర్వీఎన్ శర్మ, శ్రీ గజరావు వినోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు 3/1/26 స్థానిక శిష్టకరణ సామాజిక భవనం లో జిల్లా అధ్యక్షుడు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు (వాసు) ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక అత్యంత కోలాహలంగా జరిగింది. శర్మ, వినోద్ అధ్యక్ష, కార్యదర్శులుగా పోటీలో ఉన్నారని ప్రకటించడంతో ఇప్పటి వరకు ఎన్నడూ లేనంతమంది సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై గ్రూపులకు అతీతంగా వీరిద్దర్నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వీరితో పాటు కోశాధికారిగా శ్రీ కుప్పిలి రవికుమార్, సహాధ్యక్షులుగా శ్రీ పెదవెంకి శ్రీరామకుమార్, కల్లేపల్లి వెంకటేశ్వరరావులు ఎన్నికయ్యారు. తాజా, మాజీ అధ్యక్షుడు బెహరా రామచంద్రరావును సంప్రదాయం మేరకు గౌరవాధ్యక్షునిగా నిలిపారు. ఉపాధ్యక్షులుగా ఉరిటి చిట్టిదాస్, డబ్బీరు వెంకటరావు, చౌదరి దివాకర్, బెహరా సతీష్ లను ఎంపిక చేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా నౌపడ సుధాకర్, సహాయ కార్యదర్శులుగా డీవీ రమణమూర్తి, కోడూరు సురేష్ కుమార్, అల్లెన రాధాకృష్ణ, చౌదరి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. లీగల్సెల్ కన్వీనర్లుగా బలివాడ గోవిందరావు, ఆరికతోట కృష్ణంరాజులను నియమించారు. ముఖ్య సలహాదారులుగా కుప్పిలి కృష్ణమూర్తి, ఎన్వీ కామేశ్వరరావు పట్నాయిక్, కేఎన్వీ ప్రసాద్లను నియమించారు.

అలాగే ఈ సందర్భంగా సంఘ సభ్యులు కుప్పిలి నర్సింహమూర్తి, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయిక్, బలివాడ శివప్రసాద్, నందిగాం కోటీశ్వరరావుల సేవలను గుర్తించి గజరావు మురళీ ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఆర్విఎన్ శర్మ మాట్లాడుతూ సంఘ పటిష్టతకు, సామాజిక భవనం అభివృద్ధికి, శిష్టకరణం సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా సంఘ గౌరవాధ్యక్షులు బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయడం ద్వారా శిష్టకరణ సామాజిక సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతపరిచే అవకాశం ఉంటుందన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు రాష్ట్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావించారు.

నగరానికి కొత్త కార్యవర్గాన్ని ప్రకటించాలనే కసరత్తు మొదలైన దగ్గర్నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. చాలామంది నగర కమిటీలో పని చేయడానికి ఆసక్తి చూపుతున్నారని తేలింది. అయితే ఆర్వీఎన్ శర్మ, వినోద్ అభ్యర్థిత్వాన్ని మాత్రం ఎవరూ వ్యతిరేకించలేదు. దీంతో అర్హత ఉన్నా నగర సంఘంలో స్థానం దక్కలేదని భావించిన శిష్టకరణ నాయకులు కొందరిని జిల్లా కమిటీలోకి తీసుకున్నారు. నగరంలో కాంట్రాక్టర్ రుద్రమహంతి కామేషు జిల్లా కమిటీలోకి తీసుకుంటున్నట్లు అధ్యక్షుడు వాసు సభాముఖంగా ప్రకటించారు. ఆర్వీఎన్ శర్మ, వినోద్ ల కలయిక డబుల్ ఇంజిన్ గా ఉంటుందని, రెండు తరాలకు ప్రతినిధులైన వీరిద్దరి నేతృత్వంలో నగర కమిటీ మరింత బలపడుతుందని బలివాడ మల్లేశ్వరరావు స్పష్టం చేశారు.

జిల్లాలో ఇంతవరకు శిష్టకరణాలు ఎంతమంది ఉన్నారన్న సంఖ్య ఇతిమిద్ధంగా తేలలేదని, త్వరలోనే గణన ప్రారంభించడానికి అధ్యక్ష, కార్యదర్శులతో కూడిన కొత్త కమిటీ తీర్మానించుకుంది. ఈమేరకు నగరంలో ఉన్న 50 డివిజన్లలో శిష్టకరణాలను గుర్తించి, ప్రతి ఒక్కరికీ ఒక ఐడెంటిటీ నెంబరు ఇవ్వడానికి కసరత్తు ప్రారంభమైంది. ఐటీ రంగం నుంచి వచ్చిన కొత్త కార్యదర్శి వినోద్ కు దీని మీద నాలెడ్జ్ ఉండటం, అధ్యక్షుడు శర్మకు అనుభవం ఉండటంతో త్వరలోనే నగరంలో శిష్టకరణాల జాబితా సిద్ధం కానుంది. ఇదే సమయంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు ఎంతమందో గుర్తించి ఒక పద్ధతి ప్రకారం సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని శర్మ, వినోద్ లు పేర్కొన్నారు.

ఇప్పటికే కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు డబ్బీరు శ్రీనివాసరావు త్వరలోనే మండలాల వారీగా కార్యవర్గాన్ని నియమిస్తామని ప్రకటించారు.




రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి నగర ఎన్నికకు చాలామంది ప్రముఖులు హాజరయ్యారు. వీరిలో విశాఖపట్నం నుంచి రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్, గతంలో ఇక్కడ ఆర్డీవోగా పని చేసిన సాలూరు వెంకటేశ్వర రావు, వీఎంఆర్ ఏ ఎస్టేట్ ఆఫీసర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బలివాడ దయానిధిలతో పాటు సదాశివుని కృష్ణ, గోవింద్ పట్నాయిక్, పట్నాయకుని మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# కామెడీ క్లబ్లో చిన్నారుల శాస్త్రీయ నృత్యాల వినోదం

ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ నిర్వహణలో ప్రతి నెలా నిర్వహించే వినోదాల విందు కార్యక్రమంలో భాగంగా జనవరి 05 సాయంత్రం పౌర గ్రంథాలయంలో చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు అలరించాయి. పెందుర్తి ధన్వి కళా నిలయం విద్యార్థుల చే ఏర్పాటు చేసిన శాస్త్రి య నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. డాన్స్ టీచర్ అరుణ స్వరూప్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా చైర్మెన్ సన్ మూర్తి, ఎన్రిచ్ వ్యవస్థాపకుడు తిలక్ పట్నాయ,శ్రీధర్, శ్రీమతి కాశీ విశ్వనాథ్, శివ తదితర అతిథులు పాల్గొని అభినందించారు.



## సౌభ్రాతృత్వ పుట - తెలంగాణ

# SC కార్పొరేషన్ ED శ్రీనివాస్ ద్వారా వెనుకబడినవారి సేవ

1) పేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు అండగా నిలవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు, ED SC Corporation &DSCDO (FAC), మహబూబాబాద్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ విద్యా ర్థులకు ఖమ్మంకు చెందిన కేవి రమణ మెమోరిల్ ఫౌండేషన్ చైర్మన్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆప్రాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్టల్స్, పాఠశాలల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు చేయూతనివ్వాలన్నారు.





2) ఎస్సీ ఎస్టీ బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు డిజిపిఎస్సి బ్యాంకింగ్ ఆర్ అర్ ఆర్బీ వివిధ పోటీ పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు నెలల ఉచిత శిక్షణ నిర్వహిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ కాపారపు శిక్షణ కరపత్రాలను అందజేశారు. ఫిబ్రవరి 20 నుంచి జూలై 19 వరకు వరంగల్ జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకు లకు శిక్షణ ఇస్తున్నారు.



## సౌభ్రాతృత్వ పుట - ఛత్తీస్గఢ్

# స్వదేశీ మేళా లో ప్రభాకర్ కు సన్మానం

ఛత్తీస్ఘడ్ ప్రభుత్వ అధ్వర్యంలో రాయపూర్ లోజరిగిన "స్వదేశీ మేళా" ఉత్సవంలో సేవాసమితి వారిచే సన్మానింపబడు తున్న సాహిత్యరత్న డబ్బీరు ప్రభాకర్.






## సౌభ్రాతృత్వ పుట - ఒడిశా

# రాయగడ పట్టణ BJD పార్టీ అధ్యక్షులుగా పార్థసారథి నియామకం

ఒడిశా లోని రాయగడ పట్టణానికి చెందిన మన శిష్ట కరణం ప్రముఖులు, రెండు సార్లు 17 వార్డు కౌన్సిలర్ గా గెలుపొంది సేవలందించిన బిజూ జనతా దళ్ పార్టీ నాయకులు శ్రీ వి వి పి పార్థసారథి పట్నాయక్ రాయగడ పట్టణ BJD పార్టీ అధ్యక్షులుగా నియమితులయ్యారు.




# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు

## చిత్ర కవితలు – జనవరి 2026

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2025 డిసెంబర్ నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు, అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*









## కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ నుండి అవార్డు




కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెంగుళూరు లోని ఇండో ఫిలియన్ అకాడమీ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి లిటరరీ అవార్డ్స్ 2026 కార్యక్రమం రసవత్తమంగా జరిగింది. ఇందులో భాగంగా సంక్రాంతికి లిటరరీ అవార్డ్ ను తీసుకోవడం సంతోషంగా ఉంది. దక్షినాది భాషా పండితులు, కవులు, రచయితలు హాజరైన ఈ మల్టీ లింగ్విస్టిక్స్ పోయిట్ మీట్ లో హాజరుకావడం సుకృతంగా భావిస్తున్నాను. KTRF అధ్యక్షులు మాల్యాది గారినిర్వహణలో చాలా అద్భుతకరంగా బహుభాషా కవి సమ్మేళనం జరిగింది. రుచికరమైన భోజనాలు, హృదయానందకరమైన సత్కారాలు జరిగాయి. ఇంత గొప్పగా కార్యక్రమం నిర్వహించిన కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ కార్య నిర్వాహక బృందానికి తెలుగు వెలుగు సాహిత్య వేదిక తరపున మా హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు

మీ.,

మోటూరి నారాయణరావు

కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు

జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలుగు వెలుగు సాహిత్య వేదిక

అధ్యక్షులు, శీలింగపల్లి రచయితల సంఘం

## సాహితీ సేవ లో శిష్టకరణాలు



1) మన్యం కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కుదమ తిరుమలరావును ఘనంగా సన్మానించారు. పాలఖండ్యాం ఎంపియుపి పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న తిరుమలరావు, పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం కుదమ గ్రామస్థులు. తొలుత జిల్లా కలెక్టర్ డా. ప్రభాకరరెడ్డి మన్యం కళావేదికను ప్రారంభించారు. మన్యం కళావేదిక ప్రారంభ కార్యక్రమంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో స్వీయ గీతాన్ని ఆలపించిన తిరుమలరావును అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. మాన్యం మన్యం అనే స్వీయ గీతాన్ని తిరుమలరావు ఆలపించి పార్వతీపురం మన్యం జిల్లా గూర్చి వివరిస్తూ తన రచనలో చాటిచెప్పారు.



2) స్వామి వివేకానంద జయంతి సభలో నేడు 12-1-26 న విశాఖపట్నం లో భారత్ వికాస్ పరిషత్ సభలో పాల్గొన్న శేఖరమంత్రి ప్రభాకర్




3) విరియాల లక్ష్మీపతి సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్



4) దస్తూరీ లేఖనం, ఉచ్చారణ, ఉక్తలేఖనం, వక్తృత్వ, పఠన పోటీలందు మిక్కిలి ప్రతిభ కనబర్చుచున్న చిట్టి చిన్నారులైన గొట్టాపు షణ్మిత, జి. మిత్రశ్రీలకు ప్రోత్సాహక బహుమతులను అందజేసినట్లు జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కుదమ తిరుమలరావు తెలిపారు. పార్వతీపురం మన్యం పుస్తక మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వంగపండు, భూషణం, గణేష్ పాత్రో వేదికపై వీరిద్దరికీ పుస్తకాలనందజేస్తూ ఆయన సత్కరించారు. తన రూపకల్పనలో రూపొందించబడగా, సైన్స్ ఉపాధ్యాయులు, రచయిత రౌతు నరసింహప్పుడు రచించిన స్వచ్ఛ జీవనం పుస్తకాలను తిరుమలరావు బహూకరించారు. లక్షకు పైగా పుస్తకాల ప్రదర్శన, క్రయవిక్రయాలు, ఆవిష్కరణలు, సమీక్షలు, విశ్లేషణలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పదకొండు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలలో అనేక మంది సాహిత్యవేత్తలకు బాలలకు తమతమ ప్రతిభను చాటుకునేలా ఈ మహోత్సవం వేదికైనదని తిరుమలరావు తన హర్షాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా గూర్చి స్వీయ గీతాన్ని ఆయన ఆలపించిరి.



5) విశాఖపట్నం గాంధీ సెంటర్ లో అంతర్జాతీయ విద్యా దీవోత్సవం సందర్భంగా ప్రసంగిస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్, 24-1-2026

# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు

## SKIV వెబ్‌సైట్‌లో కమ్యూనిటీ లిటరేచర్ పేజీలో కొత్త ఎంట్రీలు

1) మన శిష్ట కరణం కవి, శ్రీకాకుళం జిల్లా లోలుగు కి చెందిన శ్రీ బలివాడ ఇంద్రమోహన రావు రచించిన 16 పేజీ ల శ్రీ భగవద్గీతామృత సారము పుస్తకం ఇపుడు అలభ్యము. ఆ పుస్తకం యొక్క pdf కాపీ మన ఐక్య వేదిక website లో పొందుపరచడమైనది. దాని లింకు దిగువన ఇస్తున్నాము.

2) మన శిష్ట కరణం కవి, విజయనగరం జిల్లా గంగుబూడి కి చెందిన శ్రీ కుప్పిలి సుదర్శన రావు పట్నాయక్ రచించిన 30 పేజీ ల హరిశ్రీకృష్ణ శతకం పుస్తకం 1980 లో ప్రచురితం అయింది ఇపుడు అలభ్యము. ఆ పుస్తకం యొక్క pdf కాపీ మన ఐక్య వేదిక website లో పొందుపరచడమైనది. దాని లింకు దిగువన ఇస్తున్నాము.

3) మన శిష్ట కరణాల చరిత్ర - గృహనామాలు - గోత్రాలు అనే పుస్తకం 12- 5- 2000 సం లో విజయనగరం జిల్లా శిష్ట కరణం సంఘం వారు ప్రచురించారు. ఇపుడు అలభ్యము. ఆ పుస్తకం యొక్క pdf కాపీ మన ఐక్య వేదిక website లో పొందుపరచడమైనది. దాని లింకు దిగువన ఇస్తున్నాము. ఇది ప్రింట్ తీసుకుని మధ్యకు మడత పెట్టి బుక్ గా పిన్ చేసుకోగలరు.

సందర్శించండి: https://skiv.online/page.php?bk=15

*- సదాశివుని లక్ష్మణరావు*





## ఘనంగా "తెరవే" కవి సమ్మేళనం

తెలుగు రచయితల వేదిక 112 వ నెల నెలవారీ కవిసమ్మేళనం, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, రఘుపాత్రుని వెంకట రమణమూర్తి ఆధ్వర్యంలో స్థానిక శాంతినికేతన్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వపు సెట్ సి. ఇ.ఓ, విశ్రాంత కళాశాల ప్రిన్సిపల్ శ్రీ సురంగి మోహనరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సభ నుద్దేశించి మాట్లాడుతూ సమాజాభ్యుదయం లో కవుల పాత్ర కీలకమని, తెరవే కవులు మంచి రచనలతో మరిన్ని మంచి పుస్తకాలను పాఠకులకు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రచయిత సనపల ఈశ్వరరావు రచించిన "మన ఆధ్యాత్మిక జ్ఞాన సంపద" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా తెరవే క్రియాశీలక సభ్యులు నిక్కు అప్పన్న రచించిన "నాజన్మభూమి బుడితి" అనే పుస్తకాన్ని పరిచయం చేశారు. తదుపరి జరిగిన కవిసమ్మేళనంలో 19మంది కవులు పాల్గొని "సంక్రాంతి" అనే అంశంపై కవితాగానం చేశారు. ఆర్.వి. రమణమూర్తి, రోణంకి విశ్వేశ్వరరావు, ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ఐ.ఎన్.డి. ప్రసాద్, ఇద్దె పాపయ్య, భోగెల ఉమామహేశ్వరరావు, కిల్లాన శ్రీనివాస్, నిక్కు అప్పన్న, బి. కోమలరావు, పి.వి. దుర్గాప్రసాద్, కుప్పిలి త్రినాధ రావు, మంగిపూడి శ్రీనివాసరావు, చాడ శ్రీనివాస్, రెడ్డి లలిత, ఆర్. విజయ సాయి భాను, సోడవరం ఈశ్వరరావు, బి. జగన్నాథం, కళాశాల ప్రిన్సిపల్ యన్. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.





## మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో శిష్టకరణాలు

3,4,5 జనవరి ల లో జరిగిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు, సత్య సాయి స్పిరిచ్యువల్ సిటీ, గుంటూరు, అమరావతి ఆంధ్ర ప్రదేశ్ లో శిష్టకరణములు పాల్గొని తమ ప్రతిభ ను చాటుకున్నారు. 72సంవత్సరాల చరిత్ర కలిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో, సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలోపాల్గొన్న మన వారి విశేషాలు:

1) సాహితీ చైతన్య కిరణాలు, బాల కథనిలయం అధ్యక్షులు శ్రీ భోగెల ఉమా మహేశ్వరరావు కు తెలుగు భాషకు పట్టాభిషేకం చేసినందుకు ఘనంగా సత్కరించారు. ప్రశంసా పత్రం, మెడల్ ఇస్తూ శాలువతో సత్కరించారు.




2) అలాగే ఆంధ్ర సారస్వత పరిషత్తు పాల్గొన్న శరత్కవి డబ్బీరు వి.ఆర్. మూర్తి.




3) శ్రీకాకుళం జిల్లా, జి. సిగడాం మండలం, పాలఖండ్యాం ఎంపియుపి పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావును సత్కరించారు. విశ్వంలో గల అన్ని సామాజిక అంశాలను అధ్యయనం చేసి టి.వి. రెడ్డి రచించిన 87కవితల సంపుటి అమరమ్ ను తిరుమలరావుకు బహూకరించారు. శ్రీ జాషువా కరుణశ్రీ కవిసమ్మేళన వేదికపై తిరుమలరావు 'గగనమంత అనుభూతి గజల్స్ స్వర రీతి' అనే శీర్షికతో గజల్ కళ గురించి స్వీయ గీతాన్ని ఆలపించి సభాసదుల ప్రశంసలు పొందారు. వెయ్యి మంది కవి సమ్మేళన కార్యక్రమానికి అనంతపురం నుండి విచ్చేసిన తెలుగు వెలుగు అధ్యక్షులు టి.వి.రెడ్డి, తిరుమలరావు గీతాలాపనను ప్రత్యేకంగా ప్రశంసించారు.




4) గుంటూరు లో క్యాలిగ్రఫీ నిపుణులు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గణిత ఉపాధ్యాయులు ఉప్పాల రామ్మోహనరావు గారు, కళాకారుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన మణిపాత్రుని నాగేశ్వరరావు గారికి గుంటూరు రైల్వే స్టేషన్ లో సాగనంపి ఘనంగా సన్మానించారు. గుంటూరు స్పెషల్ స్వీట్ బాక్స్, జ్ఞాపిక ఇచ్చి గౌరవించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు గారితో పాటు కవులు ఇద్దె పాపయ్య మాస్టర్, పి దుర్గాప్రసాద్ మాస్టర్లు పాల్గొన్నారు. నా మిత్రుడు రామ్మోహన్రావు సన్మానం చేసి ఇచ్చిన గౌరవం మరువ లేనిదని, తనకు ఇది 985 వ సన్మానమని అన్నారు.



5) ఈ మహా సభలో పాల్గొన్న వారిలో శ్రీ మోటూరి నారాయణ రావు గారు కూడా ఉన్నారు.



# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

SISTAKARANAM IKYAVEDIKA శిష్టకరణం ఐక్యవేదిక

వివహ వేదిక లేఖ తరఫు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | అనుష |
| ఇంటిపేరు | పక్కి |
| తండ్రి పేరు | పి. రఘునాథ్ |
| గోత్రం | |
| పుట్టిన తేది | 4-Jan-1997 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5' 4" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి సాఫ్ట్‌వేర్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాఫ్ట్‌వేర్, హైదరాబాద్ |

| | |
|---|---|
| పేరు | శిరీష |
| ఇంటిపేరు | రాజమహంతి |
| తండ్రి పేరు | ఆర్. రామకృష్ణారావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 15-Oct-1997 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | జయశ్రీ |
| ఇంటిపేరు | నందివాడ |
| తండ్రి పేరు | దివంగత ఎస్. రవి |
| గోత్రం | విశ్వామిత్రుడు |
| పుట్టిన తేది | 13-Jun-1998 |
| నక్షత్రం | ఉత్తరాషాఢ |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి టిసిలు |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | కైవల్య |
| ఇంటిపేరు | డబీరు |
| తండ్రి పేరు | డి. శ్రీనివాస్ |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 19-May-1999 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి రిలయన్స్ ఇండస్ట్రీస్ |
| పనిచేసే స్థలం | కాకినాడ |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | డిగ్రీ, ప్రాధాన్యంగా కాకినాడ, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | ప్రణయ్ |
| ఇంటిపేరు | డొంకాడ |
| తండ్రి పేరు | డిఎంఆర్ పట్నాయక్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 17-Oct-1995 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి TCS + VDS (హైదరాబాద్‌లో |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | బిటెక్, పాన్-ఇండియా, |

| | |
|---|---|
| పేరు | సాయి హేమంత్ |
| ఇంటిపేరు | అరికతోట |
| తండ్రి పేరు | ఎ. వర్వతేశ్వరరావు లేట్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 26-Apr-1996 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | 5' 6" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి మారియట్ హోటల్ బ్రాండ్ |
| పనిచేసే స్థలం | అమెరికా |
| విద్యార్హత | BHM |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | శ్రీనివాస్ పట్నాయక్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి. హరినారాయణ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 13-Sep-1991 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | |
| వృత్తి | ఉద్యోగం కోసం వెతుకుతోంది |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | గణేష్ |
| ఇంటిపేరు | మంగరాజు |
| తండ్రి పేరు | ఎం. సుందర్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 4-Jul-1992 |
| నక్షత్రం | మాఘ |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | పు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| పనిచేసే స్థలం | శ్రీకాకుళం, ఏపీ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

# వ్యవస్థాపక సీమ

## సాయి స్రవంతి బ్యూటి పార్లర్

అత్యంత ఖరీదైన ఆధునిక పరికరాలుతో, మహిళలు తమ అందాన్ని పెంచుకోవడానికి, ముఖఅలంకరణ, జుట్టుపోషణ, మరియు మోడల్ హెయిర్ కటింగ్స్ తో ఆకర్షనీయంగా అందించే సేవలు వీరి ప్రత్యేకతలు. బలివాడ స్రవంతి గత పదేళ్ల అనుభవజ్ఞులు. ఈమె స్వయాన బలివాడ హరిబాబు గారి అన్నయ్య బి వి రమణ, Rtd హెచ్ ఏం జడ్పీ హై స్కూల్, గారి కుమార్తె.

ఈ బ్యూటీ పార్లర్ టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ కి దగ్గరలో ఉన్న వెంకటేశ్వరకాలనీ లో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉంది. టెక్కలి పట్టణానికే నెంబర్ 1 బ్యూటి పార్లర్ గా ప్రసిద్ధిగాంచినది. బెస్ట్ బ్యూటీషియన్ వద్ద మహిళలు తమ అందాన్ని పరీక్షించుకోండి. పెళ్ళిళ్లు, ఫంక్షన్స్ కోసం ప్రొఫెషనల్ మేకప్, బ్రైయిడల్ మేకప్ కూడా చేయబడును. ఎక్కడికైనా తమ సేవలు అందుబాటులో ఉంటాయని, స్రవంతి గారు చెబుతున్నారు. హెయిర్ కట్స్, హెయిర్ స్టైల్, హెయిర్ ట్రీట్మెంట్, బ్లీచ్, ఫేషియల్స్, పెడిక్యూర్, మ్యానిక్యూర్, బ్రయిడల్ మేకప్, మెహందీ ఆర్టిస్ట్ లతో తమ అందాన్ని మెరుగు పరుచుకోండి. రిలాక్స్ అవ్వండి.

ప్రత్యేక సందర్భాల కోసం (పెళ్లిళ్లు, పార్టీలు) సిద్ధం కావడానికి టెక్కలిలో ఎస్ ఎస్ బ్యూటిపార్లర్ సంప్రదించండి.. బలివాడ స్రవంతి, ఫోన్ 9966517552, 7013405738.




# ప్రతిభాస్థలి

## ఎల్ఈడి డ్రామా షో లో తుషార్



చిరంజీవి నాగుమంత్రి తుషార్ పట్నాయక్, శ్రీ నాగుమంత్రి అనంత్ పట్నాయక్ మరియు శ్రీమతి కవిత పట్నాయక్ గారి కుమారుడు, బెంగళూరు (బృందావన్ క్యాంపస్) వైట్‌ఫీల్డ్‌లోని శ్రీ సత్యసాయి ఉన్నత విద్యా సంస్థలో BBA కోర్సు అభ్యసించడానికి ఎంపికయ్యారు.

అతను జనవరి 11 నుండి 15 వరకు పుట్టపర్తిలో జరిగిన 2025-2026 వార్షిక క్రీడా మరియు సాంస్కృతిక సమావేశంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో, ప్రశాంతి క్యాంపస్, వైట్‌ఫీల్డ్ క్యాంపస్, నందిగిరి క్యాంపస్, అనంతపురం క్యాంపస్ (మహిళా విభాగం) నుండి విద్యార్థులందరూ తమ ప్రియమైన స్వామిపై తమ ప్రతిభను మరియు భక్తిని ప్రదర్శించడానికి ఇక్కడకు వచ్చారు. తుషార్ ధర్మాన్ని పునరుద్ధరించడానికి నాలుగు యుగాలలో భగవంతుని శక్తిని చూపిస్తూ, ఎల్ఈడీ ప్రదర్శనలో ప్రకాశకుడిగా పాల్గొన్నాడు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా, విద్యార్థులు ఈ ప్రదర్శనను నిర్వహించడం ఇది మొదటిసారి.

## పాఠశాల చిత్రాలు









మా పాఠశాలలో నేను వేసిన చిత్రాలు.

*- డబ్బీరు ధర్మారావు, విశాఖపట్నం*

# మన యూట్యూబర్లు

## డాక్టర్ కృష్ణ గారి ఈ వీడియోలను చూడండి

“NO” చెప్పలేక ఇబ్బంది పడుతున్నారా?" అనే ఈ వీడియోని దయచేసి చూడండి.

https://youtu.be/lULFVA3iNXM

అలాగే, “ఈ 4 విషయాలు పాటిస్తే… మీరే టాపర్!” అనే ఈ వీడియోని దయచేసి చూడండి.

https://youtu.be/gaelNKW5m_U

మీరు ఈ 5 నిమిషాల వీడియోలు చూడటం వల్ల మీరు జ్ఞానాన్ని పొందమే కాకుండా, నేను ప్రొఫెషనల్‌గా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. దయచేసి చూసి, లైక్ చేసి, షేర్ చేసి, నా చానెల్‌ను సబ్‌స్క్రైబ్ చేయండి. ప్లీజ్ సపోర్ట్ చేయండి.

కామెంట్ చేయడం మాత్రం తప్పక మర్చిపోవద్దు.

మీ ఒక్క కామెంట్ కూడా నాకు ఎంతో ప్రోత్సాహం.

- Dr. Kirshna



## పైథాన్ గురించి తెలుగులో యూ ట్యూబ్ ఛానెల్

అనకాపల్లి జిల్లా ఆర్ భీమవరం కు చెందిన మన శిష్ట కరణం యువ B Tech పట్టభద్రుడు చి. రావిపల్లి సాయి విద్యావిషయంగా యూ ట్యూబ్ ఛానెల్ ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్నాడు. వీరి ఛానెల్ లో పైథాన్ గురించి తెలుగులో అర్థమయ్యే రీతిలో చెబుతూ వీక్షకులను ఆకట్టుకుంటున్నారు. మీరూ వీరి యూట్యూబ్ వీడియోలను మీ తీరిక సమయంలో చూడగలరు. మీకు నచ్చితే విద్యార్థులకు ఈ లింకులను పంపించండి. వీరికి అభినందనలు తెలియజేస్తున్నాము. వీరి ఛానెల్ మంచి పేరు పొందాలని కోరుకుంటూ శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

https://youtu.be/iT-QkF3JIWY?si=rO_vbNxa9-GX0_JN

https://youtu.be/LiywxwXm-Ec?si=-3Pc4ZKuClz-saPp



## భగవద్గీత పై జె.సి. పట్నాయక్

భువనేశ్వర్‌కు చెందిన జె.సి. పట్నాయక్, తన యూట్యూబ్ ఛానెల్‌లో తన ఆలోచనలను మరియు ప్రాముఖ్యతను మన దైనందిన జీవితంలో దేవుని సన్నిధిలో పంచుకుంటున్నారు.

దయచేసి సందర్శించండి:

https://youtube.com/@jcpatnaik?si=NsFEW6rridkAH-kM



# ఆరోగ్యమస్తు

## శరీరంలో విటమిన్లు మరియు ఖనిజాలకు కావాల్సిన ఆహారం

మన దేహం లో విటమిన్స్ మినరల్స్ పుష్కలంగా ఉండాలి అంటే ఎం తీసుకోవాలి? మన శరీరములో విటమిన్స్ తగ్గినవి అని ఎలాతెలుసుకోవాలి ల్యాబ్ టెస్టులు చేయించుకోవాలా? అవగాహనా కోసం నవీన్ నడిమింటి వైద్య నిలయం సలహాలు.

మీ శరీరంలో విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉండటానికి వివిధ రకాల ఆహారాలను తీసుకోవడం చాలా ముఖ్యం.

పండ్లు మరియు కూరగాయలు:

- ఆకుకూరలు (కేల్, స్పినాచ్): ఐరన్, విటమిన్ K, ఫోలేట్
- రంగురంగుల కూరగాయలు: విటమిన్లు A, C మరియు అనేక యాంటీఆక్సిడెంట్లు
- పండ్లు (ఆరెంజ్, మామిడి, బెర్రీలు): విటమిన్ C, ఫైబర్, ఫోలేట్

ప్రోటీన్ మూలాలు:

- చేపలు (ముఖ్యంగా సాల్మన్, సార్డిన్స్): ఒమేగా-3 ఫ్యాట్స్, విటమిన్ D, B12
- గుడ్లు: ప్రోటీన్, విటమిన్ B12, D మరియు సెలీనియం

పప్పులు మరియు చిక్కుళ్ళు:

- ఐరన్, జింక్, మెగ్నీషియం

ధాన్యాలు మరియు తృణధాన్యాలు:

- మొత్తం ధాన్యాలు: B-విటమిన్లు, మెగ్నీషియం, ఐరన్
- రాగి, జొన్న వంటి చిరుధాన్యాలు: కాల్షియం, ఐరన్, మెగ్నీషియం

ఇతర ఆరోగ్యకరమైన ఆహారాలు:

- నట్స్ మరియు గింజలు: జింక్, మెగ్నీషియం, సెలీనియం
- పెరుగు మరియు పాల ఉత్పత్తులు: కాల్షియం, విటమిన్ D
- పసుపు, మిరియాలు, దాల్చినచెక్క వంటి మసాలా దినుసులు: యాంటీఆక్సిడెంట్లు

ముఖ్యమైన సూచనలు:

- వివిధ రంగుల పండ్లు మరియు కూరగాయలను తినండి
- రోజుకు కనీసం 5 సర్వింగ్స్ పండ్లు మరియు కూరగాయలు తీసుకోండి
- తాజా ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వండి
- నీటిని పుష్కలంగా తాగండి

మీకు ఏదైనా నిర్దిష్ట విటమిన్ లేదా ఖనిజాల లోపం ఉంటే, మీ డాక్టర్ అదనపు సప్లిమెంట్లను సిఫార్సు చేయవచ్చు, కానీ సాధారణంగా సమతుల్య ఆహారం ద్వారా మీకు అవసరమైన పోషకాలన్నీ పొందవచ్చు.

మన శరీరములో విటమిన్స్ తగ్గినవి అని ఎలాతెలుసుకోవాలి ల్యాబ్ టెస్టులు చేయించుకోవాలా ?

శరీరంలోని విటమిన్ లోపాలను గుర్తించడానికి తరచుగా లక్షణాలు, ఆహారపు అలవాట్లు మరియు లాబ్ పరీక్షలను నిర్వహించడం అవసరం.

లక్షణాలు: విటమిన్ లోపాలను సూచించే ఏవైనా లక్షణాలపై శ్రద్ధ వహించండి. ఉదాహరణకి:

- విటమిన్ డి: అలసట, ఎముకల నొప్పి, కండరాల బలహీనత. అలసట, బలహీనత, చేతులు మరియు కాళ్ళలో జలదరింపు లేదా తిమ్మిరి.
- విటమిన్ సి: సులభంగా గాయాలు, నెమ్మదిగా గాయం నయం, పొడి చర్మం.
- ఇనుము: అలసట, బలహీనత, లేత చర్మం, పెళుసుగా ఉండే గోర్లు.

ఆహారపు అలవాట్లు:

మీ ఆహారపు అలవాట్లను పరిగణించండి. మీ ఆహారంలో వైవిధ్యం లేకుంటే మరియు అవసరమైన విటమిన్ల మూలాలను కలిగి ఉండకపోతే, లోపాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే సమతుల్య ఆహారం ముఖ్యం.

ల్యాబ్ పరీక్షలు: మీరు లోపాన్ని తెలుసుకున్నట్లైతే లేదా నిరంతర లక్షణాలను చూపిస్తే, ల్యాబ్ పరీక్షలు మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి. సాధారణ పరీక్షలు ఉన్నాయి.

- రక్త పరీక్షలు: ఇవి మీ రక్తంలో విటమిన్లు లేదా సంబంధిత సమ్మేళనాల సాంద్రతను కొలుస్తాయి.
- విటమిన్ డి: 25-హైడ్రాక్సీవిటమిన్ డి రక్త పరీక్ష.
- విటమిన్ B12: సీరం విటమిన్ B12 స్థాయిలు.
- ఐరన్: కంప్లీట్ బ్లడ్ కౌంట్ (CBC) మరియు సీరం ఫెర్రిటిన్ స్థాయిలు.
- మూత్ర పరీక్షలు: ఇవి కొన్ని విటమిన్లు లేదా వాటి విచ్చిన్న ఉత్పత్తుల స్థాయిలను సూచిస్తాయి.
- ఫంక్షనల్ పరీక్షలు: కొన్ని లోపాలు విటమిన్ కంటే బయోమార్కర్లలో మార్పులకు కారణం కావచ్చు. ఉదాహరణకు, హోమోసిస్టీన్ పరీక్ష కొన్ని B విటమిన్లలో లోపాన్ని పరోక్షంగా సూచిస్తుంది.

ల్యాబ్ పరీక్షలు "సాధారణ" పరిధిలో తిరిగి వచ్చినప్పటికీ, మీరు ఇప్పటికీ సబ్‌ప్టిమల్ విటమిన్ స్థాయిలకు సంబంధించిన లక్షణాలను అనుభవించవచ్చని గమనించడం ముఖ్యం. పోషకాహార అవసరాలు విస్తృతంగా మారవచ్చు మరియు "సాధారణం"గా పరిగణించబడేవి మీ వ్యక్తిగత ఆరోగ్యానికి సరైనవి కాకపోవచ్చు. ఏదైనా పరీక్ష చేయించుకునే ముందు లేదా ముఖ్యమైన ఆహార మార్పులు చేసే ముందు, డాక్టర్ లేదా రిజిస్టర్డ్ డైటీషియన్ వంటి ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించాలి. వారు మీ సమస్యను తెలుసుకుని సహాయపడగలరు మరియు ఫలితాల యొక్క తగిన పరీక్ష మరియు వివరణ ద్వారా మీకు మార్గనిర్దేశం చేయవచ్చు.

# భువన కరణం

## చిరస్మరణీయుడు భావశ్రీ

(జనవరి 26 జన్మదినం సందర్భముగా)

శతాధిక గ్రంథకర్తగా, ఆకాశవాణి ప్రసంగీకునిగా, శతావధాన, అష్టావధాన సమన్వయకర్తగా, సినీ రచయితగా, తెలుగు భాషోపాధ్యాయునిగా, పాత్రికేయునిగా భాషా, సాహిత్యాలకు ఎనలేని సేవలందించిన భావశ్రీ చిరస్మరణీయుడు.

ఈయన అసలు పేరు వాండ్రంగి రామారావు. ఇటు ప్రాచీన సాహిత్యానికి, అటు నవ్య సాహిత్యానికి వారధివంటి వారాయన. కేవలం తెలుగు భాషలోనే కాకుండా హిందీ, ఆంగ్ల భాషల్లో మంచి పట్టును సాధించి అనువాద రచనలు చేసిన త్రిభాషా రచయిత. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాహితీ, సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుల్లో భావశ్రీ ముఖ్యమైన వారు. ఆయన 1935 జనవరి 26న శ్రీకాకుళం జిల్లా జి. సిగడాం మండలం సంతవురిటిలో అమ్మన్నమ్మ, సూర్యనారాయణ దంపతులకు జన్మించారు.

తన 13వ ఏటనే సాహిత్య వ్యాసంగానికి శ్రీకారం చుట్టారు.

- ఆయన రాసిన తొలి పద్య కవితా సంపుటి పేరు కూడా "భావశ్రీ" కావడం విశేషం.
- ఆయన కలం నుంచి జాలువారిన పౌరాణిక నాటకం "రుక్మిణీకృష్ణ". ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో ప్రదర్శితమైంది. ప్రేక్షకుల మన్ననలను పొందింది.
- 1976లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పుస్తకరూపంలో వెలుగులోకి తెచ్చింది. హిందీలో మైథిలీ శరణ్ గుప్తా రాసిన పంచవటి కావ్యాన్ని తెలుగులోకి అనువదించారు.
- విశ్వవిఖ్యాత ఆంగ్ల నాటక రచయిత విలియం షేక్ స్పియర్ రాసిన సానెట్సును తెలుగులో "షేక్ స్పియర్ రాగాలు" పేరిట అనువదించారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రశంసలు పొందిన గొప్ప అనువాద రచన ఇది. ఈ రచనకు 1988లో పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సాయం అందజేసింది. ఆయన రాసిన "గోదావరి గీతమాలిక"కు టి. టి. డి ఆర్థిక సాయం అందించి ప్రోత్సాహించింది.
- పారిజాత పరిమళాలు, వీధి దీపాలు, శ్రీవేంకటేశ్వర సప్తతి, హృదయవీణ, వెన్నెల వెలుగులు, చరమ చాండేయాలు, భారత రామాయణం, క్రీస్తు చరిత్ర వంటి ఎన్నో రచనలు చేశారు. సజీవమూర్తులు, బందరు పిచ్చోడు తదితర సినిమాలకు భావశ్రీ పాటలు రాశారు
- . 1987లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని నాటి ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు చేతులు మీదుగా అందుకున్నారు.
- 1989నవంబరులో హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవి సమ్మేళనాల్లో, 1990లో బెంగుళూరులో నిర్వహించిన అఖిల భారత తెలుగు మహాసభల్లో, 2012 డిసెంబర్ లో తిరుపతిలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని సత్కారం పొందారు.
- 1994లో కళాబంధు పురస్కారాన్ని అందుకున్నారు. ఎయిడ్సుపై టెలీఫిల్ములను రూపొందించారు.
- 1976లో నెహ్రూ యువ కేంద్ర(ఎన్. వై. కె) ప్రచురించిన సావనీర్ (ఉష: కాంతులు)కు సంపాదకునిగా వ్యవహరించారు. ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం నుంచి వివిధ సాహిత్య, సాంస్కృతికాంశాలపై ప్రసంగించి శ్రోతల మన్ననలను పొందారు. ఢిల్లీలోని నేషనల్ బుక్ ట్రస్ట్ కోరిక మేరకు రెండు హిందీ కథలకు అనువాదం చేశారు.
- 2003లో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆయన రాసిన శ్రీముఖలింగం కథకు ప్రత్యేక బహుమతిని అందుకున్నారు. పద్యం మొదలు మినీ కవిత వరకు అన్నింటినీ రాశారు. ఆశు కవిత్వంలో సైతం ఆయన అందెవేసిన చేయి.
- 2021 డిసెంబర్ 3న స్వగ్రామమైన సంతవురిటిలో ఆయన తనువు చాలించారు. ఆయన నిర్యాణం చెందినా రచనలు శాశ్వతంగా నిలుస్తాయి. వర్తమాన, భవిష్యత్తు తరాలకు ఆయన కృతులు దారి దీపాలుగా నిలుస్తాయి. ఆయన శిలా విగ్రహాన్ని సంతవురిటి బస్సు స్టాప్ వద్ద ఏర్పాటు చేసేందుకు గాను విజయనగరం ఎం. పి కలిశెట్టి అప్పలనాయుడు ఇప్పటికే ప్రకటించారు. త్వరలోనే ఆయన హామీ నెరవేరుతుందని ఆశిద్దాం.

*వ్యాసకర్త: వాండ్రంగి కొండలరావు*

*నామ విజ్ఞాన వేత్త, పొందూరు, శ్రీకాకుళం జిల్లా. సెల్: 9490528730.*



# ఐక్యవేదిక విశేషాలు

## కొనసాగుతున్న లేఖ అవార్డుల సంబరాలు

1) లేఖ అవార్డ్ ను అందుకున్న శ్రీ కొండవలస శ్రీనివాసరావు, రాయపూర్, వారి కుటుంబ సభ్యులతో ఆనందం పంచుకుంటున్న తరుణం.






2) లేఖ శిష్టశిరోమణి గా కీ . శే శ్రీ రాజా రామ్మోహన్ రాయ్ గారికిబ్ అవార్డ్ వచ్చిన సందర్భంగా వారి కుమారుడు శ్రీ పక్కి అశోక్ కుమార్, కోడలు శ్రీమతి విజయలక్ష్మి ను సన్మానించిన శ్రీ మంత్రి రాజశేఖర్ వారి సోదరులు.



3. అంకిత అరవిందన్ తరపున ఆమె తల్లి, శ్రీమతి వందన ఆదివిష్ణు నివాసంలో ఆమె చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.



4) కీ. శే. డి.సి.హెచ్. కామేశ్వరరావు గారి సర్టిఫికేట్ మరియు ట్రోఫీని వారి పెద్ద కుమారుడు, శ్రీ. డి. జగన్నాధరావు గారికి, వారి 110వ పుట్టినరోజు సందర్భంగా, ఆయన నాల్గవ కుమారుడు డి.కె.ఎస్. మహంతి మరియు కుటుంబ సభ్యులతో కలిసి అందించారు.





5) న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన వారికి ఇచ్చే జడ్జెస్ టోపీని అందుకున్న శ్రీమతి అనురాధ , శ్రీ డి కే ఎస్ మహంతి, ఖరగపూర్ లో శ్రీమతి శిల్ప నుండి అందుకుని తమ సంతోషం వ్యక్తపరిచారు.



6) జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కుదమ తిరుమలరావుకు లభించిన ఉద్యోగ రత్న పురస్కారం, ప్రదానోత్సవ వేదికపై శ్రీ భోగెల ఉమామహేశ్వరరావుకు అందజేసారు. అనంతరం శ్రీ వంతరాం ప్రదీప్ కుమార్ చేతుల మీదుగా ట్రోఫీ మరియు సర్టిఫికెట్ ను శ్రీ కుదమ తిరుమలరావు స్వీకరించి సత్కారాన్ని పొందారు.



## SKIV స్పోర్ట్స్ కార్యక్రమం

మన కమ్యూనిటీ యూత్ డ్రైవ్‌లో భాగంగా, శిష్టకరణం ఐక్యవేదిక షటిల్ బ్యాడ్మింటన్ వార్మప్ సెషన్‌ను నిర్వహించింది, ఇది SWA-HYD వార్షిక క్యాలెండర్ ఈవెంట్‌లకు సంఘీభావం తెలుపుతూ నెలవారీ బాక్స్-క్రికెట్ సెషన్‌లకు అదనంగా నిర్వహించడమైంది.





ముఖ్యంగా పాల్గొన్న వారిలో బెహ్రా శశాంక్ పట్నాయక్, HR నోవార్టిస్ ఫార్మా, ప్రొఫెసర్ డాక్టర్ నాగుమంత్రి కె.వి.రూప్ కుమార్, Rtd ED, SBI LIFE, నరహరినాథ్ శేఖర్‌మంతి, డి. హేమంత్ పట్నాయక్ మరియు డి. నరేష్ పట్నాయక్ ఉన్నారు.

ఈ కార్యక్రమంలో రాయ్‌పూర్‌కు చెందిన షైనింగ్ స్టార్ బెహ్రా శశాంక్ పట్నాయక్ (వీరు జాతీయ స్థాయిలో అనుభవం ఉన్నవారు) మరియు తెలంగాణకు చెందిన శేఖరమంత్రి నరహరినాథ్ మధ్య ఉత్కంఠభరితమైన సింగిల్స్ మ్యాచ్ జరిగింది.

## ఆకస్మిక మరణంపై తక్షణ స్పందన

హైదరాబాద్‌కు చెందిన బెహరా భానుప్రసాద్‌కు ఆకస్మిక గుండెపోటు రావడంతో ఆయన మరణించారు. సిస్తాకరణం ఐక్యవేదిక సభ్యులు కొందరు తక్షణమే విరాళాలు అందించడం వల్ల మృతదేహాన్ని విశాఖపట్నం తరలించడం సాధ్యమైంది.

ఆ మహానుభావులందరికీ ధన్యవాదాలు. చాలా మంది సెలవు ప్రయాణాలలో ఉన్నప్పటికీ, కొన్ని గంటల్లోనే స్పందించినందుకు మృతుడి కుటుంబం SKIV బృందానికి మరియు కొంతమంది SWA-HYD సభ్యులకు తమ కృతజ్ఞతలను తెలియజేసింది.

యు చంద్రశేఖర్

కె విజయ్ శేఖర్

శంకర్ పట్నాయక్

బి రమణ ప్రసాద్

జేవీ చంద్రబాబు

డి చక్రపాణి

బి మురళి

వై అరుణ్ కుమార్

ఎస్ నరహరినాథ్

డి సత్యానంద్ &

డి. నరేష్ పట్నాయక్




అతని ఆత్మ "సద్గతి" చేరుకోవాలని ప్రార్థిస్తూ

*- డి. నరేష్ పట్నాయక్,*

# ఐక్యవేదిక విశేషాలు

## శిష్టకరణ లేఖఅవార్డ్స్, హైదరాబాద్ రైలు ప్రయాణ జ్ఞాపకాలు

అందమైన ప్రకృతి దృశ్యాలను చూస్తూ, కొత్త వ్యక్తులను కలుసుకుంటూ, టీ-స్నేక్స్ ఆస్వాదిస్తూ, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని చేసే ఒక మధురమైన అనుభవం. లేఖ అవార్డ్స్ హైదరాబాద్ కి మా ప్రయాణం ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇచ్చింది. కిటికీ పక్కన కూర్చొని, పొలాలు, పల్లెటూర్లు, కొండలను చూడటం చాలా ఆహ్లాదకరంగా ఉంది. 72 మంది శిష్టకరణ కుటుంబ బంధువులుతో కలిసి చేసే విహారయాత్రలా ఉంది. ఈ లేఖ అవార్స్ ఒక గొప్ప ఎంపిక. సామాజిక అనుబంధాలుతో జనరల్ గా ప్రయాణంలో కొత్త స్నేహితులు దొరుకుతారు కాని మేము ప్రయాణించే భోగిలో అందరు మనవాళ్లే కావడం ఇదో కొత్త రకం ప్రయాణం.

.సరిగ్గా డిసెంబర్ 19 వ తేది సాయంత్రం 6.40 నిముషాలకు బయలు దేరిన మహబూబ్ నగర్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుండి, ఒక ప్రశాంతమైన వాతావరణంలో పట్టాల చప్పుడ్ల తో మొదలైంది మా ప్రయాణం. రైలులో అందరు పరిచయస్తులు కావడంతో ఒకరికి ఒకరు అలింగనాల పలకరింపులు ఎవరి సీట్లలో వారు ఆశీనులు కావడం, ఒక్కొక్కరు మరో బెర్త్లో ఉన్నవాళ్ళని హాయ్ అంటూ చిరునవ్వులు, రాత్రికి తెచ్చుకున్న పళ్ళు, టిఫిన్లు పంచుకోవడం, ఇంకా కొంతమందికి బయట నుంచి తెప్పించి రాత్రి అల్పాహారం అందించడం, ముఖ్య నాయకుల ఇంటర్వ్యూలతో సాగుతుంది మా ప్రయాణం. .సమయం రాత్రి 11 తరువాత అన్ని లైట్లు ఆగిపోయి చీకటిలో పట్టాల సౌండ్స్ తో పాటు ఒక్కొక్క బెర్త్ నుంచి ఒకోరకమైన సంగీతం వాయించినట్టు గురక శబ్దాలతో ఆరాత్రి ప్రయాణం సాగింది.. తెల్లవారి 20 వ తేది ఆరుగంటలకు శనివారం, మల్కాజ్గిరి స్టేషన్లో మాబండి ఆగింది దిగిన వెంటనే ఉత్కంటభరితంగా, ఫోటో షూట్లకోసం ఫ్లాట్ఫార్మ్ పై బ్యానర్స్ పట్టుకొని వరుగులు తీయడం. సమృద్ధిగా ఉన్న కుటుంబ సభ్యులుతో కొత్త అనుభవాన్నిచ్చే ఈ జర్నీ నాకు మంత్రముగ్ధుణ్ని చెసింది. స్టేషన్ నుంచి బయటకు రాగానే, కొత్త పెళ్ళికూతురుని పట్టుకుని విడిది ఇంటికి తీసుకుని వెళ్లినట్టు రెండు ప్రభుత్వ బస్సుల్లో వేదికా స్థలివద్ద ఉన్న మా వసతి గృహాలకు సాగనంపారు. ఒక్కొక్క బ్యాచ్ వైజ్ గా మాకు అలాట్ చేసిన చక్కని సదుపాయం గల రూమ్స్ లో విడిది చేసి, ఫ్రెషప్ అయి, ఉదయం 8.30 ని షాలకి దగ్గరలో ఉన్న మా కోసం వేచి చూస్తున్న అల్పాహార గదిలోకి ప్రవేశించాం. అందరికి ఇష్టమైన కాఫీ, టీ, వడ, ఇడ్లీ తో పుష్టిగా అరగించి పదిగంటలకు మెయిన్ హాల్ సభాస్థలి వద్దకు చేరుకున్నాం.

అప్పటికే వేదిక మలయ సమీరంలా (కొండలు నుంచి వచ్చే చల్లనిగాలి) మెరిసి పోతుంది. గణపతి పూజాతో ప్రారంభమైన కార్యక్రమం, ప్రముఖ రచయిత శేఖర్మంత్రి ప్రభాకర్ గారువ్రాసిన లోకావలోకనం అనే పుస్తకం ప్రముఖలతో ఆవిష్కరణ; న్యాయ నిర్ణేతలుచే కుస్తీ పట్టి, వివిధ వర్గాల వారికీ ప్రకటించిన అవార్డ్స్ అందుకోవడం మొదలైంది. సాహిత్యంతో సేధ్యం చేస్తున్న సేవకులకి, శిష్టకరణ సామాజిక వర్గంలో వివిధ రంగాలలో సేవ చేస్తున్న వారికీ, స్మారక అవార్డ్స్, కళారంగంలో ప్రతిభ చూపిస్తున్నవారికీ.. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని విభాగాలలో తమసత్తా చాటుతున్న మన వారిని గుర్తించి శిష్టకరణ లేఖ అవార్డ్స్ పేరిట గౌరవంతో వారికీ వేదికపై సత్కరించి, వారి ఉన్నతికి వారి నోట నాలుగు మంచి వాక్యాలు అక్కడ ఆశీనులయ్యే బంధువులకి వినిపించే ఆర్గనైజింగ్ పలువురిని ఆకట్టుకుంది. మధ్యాహ్నం భోజనం శనివారం కావడం, ఒక వేల ఎవరికైన నాన్ వెజ్ తినే వారికీ ఏర్పాట్లు, మరియు చక్కని శాఖాహారంతో నోరూ రించే విందు. సాయంత్రం టీ స్నాక్స్ తో ఈకార్యక్రమం గొప్ప అనుభవజ్ఞుల కార్యాచరణ బాగుంది. మంచి అనుభూతి నిచ్చింది.

ఇక వేదిక ముందు అఖిల భారత శిష్టకరణ సంఘం నాయకులు, రాష్ట్ర సంఘనాయకులు, చొరవ తీసుకొని ఈ కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు అందించి సత్కరించుకునే విధానం గమనార్హం. వివిధ సామాజిక వర్గ ప్రతినిధులు, వివిధ జిల్లాల సంఘాల నాయకులు, శిష్టకరణ ప్రముఖులు, వివిధ వర్గాల సామాజిక సేవా రంగ నాయకులు, దేశం నలుమూలల నుంచి ప్రముఖులు, మహిళలు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. అక్కడనుంచి సాయంత్రం ఆరు గంటలకు మళ్ళీ మా గదులకు చేరుకున్నాం. చేరుకున్నాక ఎవరి గదుల్లో వారు పిచ్చాపాటి కబుర్లు ఆరోజు జరిగే కార్యక్రమంపై సమీక్ష. పక్క హౌస్లో ఉన్నవారు ఇక్కడకి ఇక్కడ ఉన్న వారు ఆ పక్క హౌస్ కి వెళ్లి ఈ రోజు జరిగే వేదికపై అద్భుత స్పందన గూర్చి, కల్తీలేని స్వచ్ఛమైన ఫంక్షన్ పై రివ్యూ కబుర్లు. ఇంతలోనే మళ్ళీ లేఖ వాట్సాప్ గ్రూప్ లో టింగ్ మని సెల్ ఫోన్ మెస్సేజ్లు. రాత్రికి టిఫిన్ రెడి వచ్చి అరగించండి అని!! పూరీ, బంగాలదుంప కుర్మ కర్రీతో చక్కని పొట్టనిండే ఆల్పా హారం అరగించి అక్కడ నుంచి ఎవరి విడిది గదుల్లో వారు చేరి నిద్రకు ఉపకరించాం. మళ్ళీ తెల్లవారి ఎవరు గదులు వారు ఖాళీ చేసి వారు చూపించిన గెస్ట్ లాకర్ లో లగేజీ సర్దుకొని, అతిథ్యం ఇచ్చే టిఫిన్స్ వడ, ఇడ్లీలు పుష్టిగా తిని సాయంత్రం ఆరుగంటలకు మాకు విశాఖపట్నంకి తిరుగు ట్రైన్. ఈ సమయం మాకు కొంత ఉపసమనం కలిగి హైదరాబాద్ అందాలను తిల కించాం. మళ్ళీ మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు వేడి వేడి భోజనాలు.

ఒక్క విషయం గమనించాలి ప్రయోజనం ఆశించి పనులు తలపెడితే తలవంచుకునే రోజు వస్తుంది. అదే ఫలితం ఆశించకుండ సంకల్ప సిద్ధితో పనులు చేయాలి అంటే ఎంతో ఓపిక, ఒద్దికతో ఉంటె ప్రసంశలు అవే వస్తాయి. అయితే సమాజ విమర్శలు తట్టుకుని నిలబడాలి. ప్రతి పనిని నిశితంగా పరిశీలించె వేయి కళ్ళు మనము చేసే పనిని గమనిస్తుంటాయి. ఎక్కడ తప్పు చేస్తారా? అని చూసే వారు ఎక్కువ. విమర్శలు ప్రశంసలు ఒకే తీరుగా తీసుకునే ఆత్మస్థైర్యం ఉంటె మనం అనుకున్న లక్ష్యం నెరవెరతుంది. పని తలపడినప్పుడు తల ఎత్తుకునేలా సంకల్ప దీక్ష ఉండాలి. అల జరగాలని కోరుకునే లేఖ అవార్డ్స్ తల ఎత్తుకుని శిఖరాగ్రాన ఉండాలని నా భావన. ఇలాంటి పనులు చేస్తూ మెచ్చే విధంగా ఉండే లేఖ మిత్రబృందానికి నా అభినందనలు. అక్కడ నుంచి సాయంత్రం మా తిరుగు ప్రయాణం మల్కాజ్ గిరి రైల్వే స్టేషన్ కి. మళ్ళీ ఆట మొదలై అదే అధికారిక బస్సులు.. పెళ్లి బృందాన్ని స్టేషన్లో దించి. మా బండి రాగానే మా బెర్త్ల కోసం గలాటాలు, మళ్ళీ రాత్రికి టిఫిన్లు ఎవరు ఉన్న చోట వారికీ అందించే సందడ్లు సరదాలు, అంత్యాక్షరీలు, డ్యాన్సులు, కవితా సంపుటిలతో సుఖవంతమైన మా హైదరాబాద్ లేఖ అవార్డ్స్ రైలు ప్రయాణం.. అద్భుతమైన జ్ఞాపకం!

*- బలివాడ హరిబాబు*






# ఐక్యవేదిక విశేషాలు

## ఐక్యవేదిక బృందం

### లేఖ సంపాదకీయ బృందం

#### వ్యవస్థాపక ప్రచురణకర్త


ఎస్ నరహరినాథ్
9881403533

#### ముఖ్య సంపాదకులు


జేవీ చంద్రబాబు
8074800939

#### ముఖ్య ప్రచురణకర్త


వందన ఆదివిష్ణు
8056018566

ఐక్యవేదిక వ్యవస్థాపకులు

#### కరెస్పాండెంట్లు


దశమంత్రి నరేష్
9640567625


మంత్రి బాల గంగాధర్
9046786101


శ్రీనివాస లుంబూరు
7869479400

#### ముఖ్య సలహాదారు


చౌదరి ప్రసాద్
9482549472

#### ఉప సంపాదకులు


నరసింహారావు మంత్రి
8712715448


రవి కరకవలస
9652233372

#### గౌరవ సంపాదకులు


సదాశివుని లక్ష్మణ రావు
9247783307

#### ఉప ప్రచురణ కర్త


దశమంతరావు శిల్ప
9933398792

#### సహ సంపాదకులు


ఎంపీ అనురాధ
8639212927


ఆర్తి పట్నాయక్
8319111213


అవిలాల శ్రీధర్
7075735811


చంద్రమౌళి డబ్బీరు
7013942649

### టీమ్ నెక్స్ట్-జెన్

#### మార్గదర్శి

వందన ఆదివిష్ణు
8056018566

#### సాంకేతిక నిపుణులు


రాజేష్ అంపోలం
9476482182


సురేష్ డబ్బీరు
9674974097

#### సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్


భరత్ వికాస్ నౌపాడ
8297671717

#### అకౌంట్స్ & పర్చేజ్ టీం


దశమంత్రి హేమంత్
7075564676


హర్షవర్ధన్
6301856878

### SKIV సలహా మండలి

#### ఎడ్యుకేషన్ & మెటీరియల్ సపోర్ట్ టీం


కిరణ్ శ్రీనివాస్ కె
8008004464


చక్రపాణి డి
9848022246


విజయ్ శేఖర్ కె
9032406513


అరుణ్ కుమార్ పై
9848036251


సత్యానంద్ డి
7029010508


ప్రతాప్ రాజ్ టి
9052799199


మురళి బి
8501858914

## లేఖకు సబ్ స్క్రైబ్ చేయడం ఎలా?

ప్రతి నెలా మొదటి ఆదివారం శిష్టకరణం లేఖను 100కు పైగా శిష్టకరణం వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్నాము. మీరు ఇప్పుడు నెలనెలా వచ్చే శిష్టకరణం లేఖ (ఆంగ్లం మరియు తెలుగు) యొక్క మీ వ్యక్తిగత కాపీకి (ప్రస్తుతం ఉచితం) సబ్ స్క్రైబ్ చేయవచ్చు.

1) మీరు ఏ శిష్టకరణం వాట్సప్ గ్రూప్లో మెంబర్ కాకపోతే మీ పర్సనల్ వాట్సప్ నెంబరుకు ప్రతి నెలా లేఖను పంపగలము. ఈ విషయమై సదాశివుని లక్ష్మణరావును 92477 83307 నెంబరులో సంప్రదించవచ్చు.

2) మీకు వాట్సప్ నెంబర్ లేకపోతే మీ పర్సనల్ ఈమెయిల్ కు ప్రతి నెలా లేఖను పంపగలము. ప్రస్తుతం మేము మా వద్ద రిజిస్టర్ చేసుకున్న ఎనిమిది మంది ఇమెయిల్ సబ్స్క్రైబ్లకు పంపుతున్నాము. ఈ విషయమై lekha@skiv.online కు ఇమెయిల్ పంపండి.

ఇదే కాక ప్రతి నెలా శిష్టకరణం ఐక్యవేదిక ఫేస్ బుక్ పేజీ లో మరియు వెబ్ సైట్ ఆర్కైవ్స్ లో కూడా శిష్టకరణం లేఖను పోస్ట్ చేయడం మీరు గమనించవచ్చు.

వెబ్సైట్


వివాహ వేదిక

ఫేస్బుక్

యూట్యూబ్

## విజ్ఞప్తి

మా కార్యకలాపాలకు ఆర్థిక సహకారం అందించాలని సంఘ సభ్యులందరికీ మా హృదయపూర్వక విజ్ఞప్తి. ఎంత మొత్తమైనా మా బృందానికి మరింత స్ఫూర్తినిస్తుంది. మీ ధన సహాయం ఈ పక్కన ఇచ్చిన ఏ పద్ధతిలోనైనా చేయవచ్చు.

*గమనిక: పారదర్శకతకు కట్టుబడి, ఐక్యవేదిక యొక్క ఆర్థిక నివేదికలు అందరి పరిశీలనకు అందుబాటులో ఇక్కడ ఉన్నాయి.*

Scan & Pay

UPI: sistakaranamikyavedika@cnrb

A/c Transfer
Name: Sistakaranam Ikyavedika
Bank: Canara Bank
Branch: Hyderabad Gauthamnagar
Account No.: 120031417406
IFSC: CNRB0008686

# కులం యొక్క చరిత్ర మరియు AISKA గురించి తెలుసుకోండి

(భాగం - 17)


డాక్టర్ చౌదరి ప్రసాద్, బెంగళూరు
(మొబైల్: 9482549472, 9242124642 ఇమెయిల్: chowdarip@gmail.com)

శిష్టకరణాలారా! సిఖో కొరోనో భాష!


భాష అనేది మౌఖికంగా లేదా లిఖిత రూపంలో సంభాషించుకోవడానికి ఉపయోగపడే ఒక సాధనం, అయితే మాతృభాష అనేది ఒక జాతి సమూహానికి చెందిన భాష, అది ఒక వ్యక్తికి అత్యంత పట్టున్న భాష కాకపోయినా లేదా అతను మొదట నేర్చుకున్న భాష కాకపోయినా సరే. సార్వత్రికంగా, ఏ దేశం లేదా రాష్ట్ర పౌరులైనా లేదా ఒక సమాజ సభ్యులైనా తమ మాతృభాషలో ప్రావీణ్యం కలిగి ఉంటారు, అది వారి రక్తంలోనే ఉంటుంది. శిష్టకరణాల విషయంలో, మన వలసలు, సరిహద్దులు దాటిన వివాహాలు మరియు కొనసాగుతున్న ఆధునీకరణ కారణంగా, చాలామంది సౌలభ్యం కోసం తెలుగు, ఒడియా, బెంగాలీ, హిందీ మరియు ఇతర స్థానిక భాషలను స్వీకరించాము లేదా వాటికి మారిపోయాము. ఇంతటి ఖరీదైన మార్పును మనం సమర్థించుకోగలమా?

నేను ఎవరు?

17.1 ఇది సింపుల్ అండ్ స్ట్రెయిట్ ప్రశ్నలా అనిపించినా, సమాధానం ఇవ్వడం చాలా కష్టంగా ఉంటుంది. నా కుటుంబ చిత్రాన్ని పోస్ట్ చేయడం ద్వారా లేదా నా రెజ్యూమ్ కాపీని జత చేయడం ద్వారా నేను సమాధానం చెప్పవచ్చు. మనలో చాలా మంది ఇప్పుడు తమ కుటుంబ వృక్షాన్ని (వంశ వృక్షం) గీయడం కూడా మర్చిపోయారు. ఫేస్‌బుక్ లేదా లింక్డ్‌ఇన్ ప్రొఫైల్ కాకపోయినా, గూగుల్‌లో నా గురించి శోధించడానికి లింక్‌ను పోస్ట్ కూడా చేయవచ్చు. ఐతే, నిజ జీవితంలో, కెరీర్ విషయంలో లేదా వివాహ విచారణల కోసం, నా మూలాలు, కులం, వర్గం, ఇంటిపేరు, ఆహారపు అలవాట్లు, కుటుంబ సంప్రదాయాలు మరియు మాతృభాష గురించి, ఇతరుల ఉత్సుకతను నేను ఎదుర్కొన్నాను. శిష్టకరణాలు అనేక సందర్భాల్లో తమ గుర్తింపును వివరించడానికి నిజంగా కష్టపడతారు.





17.2 నా పూర్వీకులు మరియు నా తండ్రి స్వర్గీయ శ్రీ చౌదరి షణ్ముఖ రావు పట్నాయక్ (1929-1990) అప్పటి మద్రాసు ప్రావిన్స్‌లోని గంజాం జిల్లాలో ఉన్న కోటబొమ్మాళికి చెందినవారు (పటం జతచేయబడింది). ఆయన ఎస్.ఎస్.ఎల్.సి రికార్డులో ఆయనను ఒరియా బ్రాహ్మణుడిగా చూపించారు. స్వంత జిల్లాలో కొంతకాలం పనిచేసిన తర్వాత, ఆయన 1953లో మద్రాసులో (ప్రస్తుతం తమిళనాడులోని చెన్నై) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగంలో చేరారు, 1956-59 మధ్య ఆంధ్ర రాష్ట్రంలోని కర్నూలు మరియు గుంటూరుకు బదిలీ అయ్యారు, ఆ తర్వాత వైద్య మరియు ఆరోగ్య సేవల డైరెక్టరేట్‌లో తన జీవితాంతం సేవ చేయడానికి హైదరాబాద్‌కు మారారు. నా తాతగారు మరియు ముత్తాతగారు పట్నాయక్ అనే బిరుదును కలిగి ఉండేవారు, కానీ మా నాన్నగారు దానిని వదిలేశారు! ఆయన 1965లో హైదరాబాద్‌లోని ఏపీ శిష్టకరణం అసోసియేషన్ (APSKA) వ్యవస్థాపక సభ్యులలో ఒకరు మరియు కార్యదర్శి కూడా. ఇంట్లో, మా అమ్మమ్మ, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు మరియు హైదరాబాద్‌లోని మన సమాజ సభ్యులందరూ సాధారణంగా కొరోనో భాషలో మాట్లాడేవారు గాని, తెలుగును మాతృభాషగా ప్రకటించుకున్నాము!




17.3 నా తల్లి, దివంగత శ్రీమతి సుగుణవతి (1934-2016) ఆంధ్రప్రదేశ్‌లోని పోలాకికి చెందినవారు, పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లో పెరిగారు. ఆమె కూడా తెలుగు, కొరోనో భాష మరియు హిందీ మాట్లాడేవారు. నా భార్య శ్రీమతి కొండవలస గంగా పట్నాయక్ ఒడిశాలోని గుణుపూర్‌కు చెందినవారు, కోల్‌కతాలో జన్మించారు, వివాహానికి ముందు ఈశాన్య భారతదేశం, ఉజ్జయిని (మధ్యప్రదేశ్) మరియు భువనేశ్వర్ (ఒడిశా) లలో పెరిగారు/చదువుకున్నారు. ఆమెకు కొరోనో భాష అర్థమవుతుంది. నా కుమార్తె శ్రవంతి ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో జన్మించింది, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, మణిపాల్-కర్ణాటకలో పెరిగింది. ఇప్పుడు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో స్థిరపడింది. ఆమెకు కొరోనో భాష తప్ప అనేక భారతీయ భాషలు మాట్లాడగలదు.

17.4 నేను ఒక సాధారణ శిష్టకరణముని, ఆంధ్రప్రదేశ్‌లోని కోటబొమ్మాళికి చెందినవాడిని. సాలూరులో జన్మించి (1952) పెరిగాను / చదువుకున్నాను. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరమైన హైదరాబాద్, తెలంగాణలో పని చేయడం ప్రారంభించాను (1959). ముంబై, మహారాష్ట్రకి (1984) బదిలీ అయింది. తరువాత బెంగళూరు, కర్ణాటకలో కొత్త ఉద్యోగంలో చేరాను (1996). భారతదేశం అంతటా మరియు తూర్పు మరియు పశ్చిమ ప్రాంతాలలోని డజను దేశాలకు ప్రయాణించాను. 1976లో, నేను అలెక్స్ హేలీ రాసిన అప్పటి బెస్ట్ సెల్లర్ పుస్తకం రూట్స్, Roots: The Saga of an American Family - Wikipedia చదివాను. ఈ పుస్తకం మా స్వస్థలం, భాష మొదలైన వాటితో తిరిగి కనెక్ట్ అవ్వడానికి నాలో బీజాలు వేసింది. నేను తెలుగు మీడియం స్కూల్ విద్యార్థిని, ఇంగ్లీష్ మరియు హిందీ ఇతర రెండు భాషలుగా చదివాను. స్థానిక / ప్రాంతీయ తెలుగు, విరిగిన హిందీ మరియు హైదరాబాదీ నాటు ఉర్దూ మాట్లాడే భాషలుగా అలవాటు పడ్డాను కానీ ఇంట్లో కొరోనో భాష ఆనందించాను. నేను ఇప్పుడు అది మిస్ అవుతున్నాను.




17.5 పైన చెప్పినది నాది ఒక చిన్న ఉదాహరణ. ఉత్తర ఆంధ్ర జిల్లాల వెలుపల, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలు, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, న్యూఢిల్లీ, నోయిడా, హర్యానా రాష్ట్రాలు వంటి ఆంధ్రప్రదేశ్ లోపల మరియు వెలుపల వేలాది శిష్టకరణ

ప్రత్యేక అనుబంధ సంచిక



## కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. *(మునుపటి పేజీ నుండి కొనసాగింపు)*

కుటుంబాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 దేశాలలో ఉన్న వారి విషయంలో కూడా ఇదే పరిస్థితి. మనమందరం మన మూలాలు, వారసత్వం, సంప్రదాయాలు, విలువలు, భాష, ఆహారపు అలవాట్లు, వివాహం మరియు ఇతర ఆచారాలను కూడా తెలుసుకోవాలి. తలచుకుంటే, శిష్టకరణ భాష మనందరికీ అనుసంధాన థ్రెడ్ కావచ్చు!

**KYC & AISKA ఎందుకు**



మీ 24 న్యూస్ | కోటబొమ్మాళి
మండల వార్త
చిత్రగుప్తుని తేజస్సు -శిష్ట కరణాల శ్రేష్ఠత...
-ఆంధ్ర సంస్కృతి గర్వించే వంశం!"

17.6 నో యువర్ కమ్యూనిటీ (KYC) మరియు AISKA (ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్, మే 1925లో స్థాపించబడింది) అనేది SKIV యొక్క ద్విభాషా (తెలుగు మరియు ఇంగ్లీష్) నెలవారీ డిజిటల్ వార్తాపత్రిక 'లేఖ'లో అక్టోబర్ 2024లో ప్రవేశపెట్టబడిన ఒక ప్రత్యేక వ్యాసాల శ్రేణి. దీని ఉద్దేశ్యం, అందుబాటులో ఉన్న సాహిత్యం మరియు సమాచార వనరుల నుండి మన సమాజం గురించిన అన్ని సంబంధిత అంశాలపై సమాచారాన్ని వ్యాప్తి చేయడం. దీని ప్రాథమిక లక్ష్యం, గతానికి సంబంధించిన అన్ని వాస్తవాలను మరియు గణాంకాలను సంకలనం చేసి, మన యువ తరానికి వారి మూలాలను తెలుసుకోవడానికి మరియు సామాజిక అంశాలను అర్థం చేసుకోవడానికి వీలుగా ఒక నిధిగా భద్రపరచడం.

17.7 శిష్టకరణం ఐక్యవేదిక OUR FRATERNITY - Sistakaranam Ikyavedika ను 2020 మధ్యలో హైదరాబాద్‌లోని మన కమ్యూనిటీలోని కొంతమంది సభ్యులు వారపు ఆన్‌లైన్ సమావేశాలు, క్విజ్ కార్యక్రమాలు, మేధోమథన సెషన్‌లు మొదలైన వాటిని నిర్వహించిన తర్వాత ప్రారంభించారు. తరువాత డిసెంబర్ 2020లో, ఒక వెబ్‌సైట్ మరియు నెలవారీ ద్విభాషా డిజిటల్ వార్తాలేఖ Downloads / Lekha Newsletters - Sistakaranam Ikyavedika ను సమాజానికి పరిచయం చేశారు. ఈ వేదికలు శిష్టకరణం సమాజ చరిత్ర, వారసత్వం మరియు గత / సమకాలీన సమాచారం యొక్క రిపోజిటరీలు, అలాగే మన నిష్ణాతులైన సభ్యులకు వార్షిక అవార్డులను ఒక మంచి నిర్మాణాత్మక ప్రక్రియ ద్వారా అందజేస్తారు.


17.8 భారతదేశం యొక్క మొత్తం జనాభా ఈ రోజు సుమారు 1.40 బిలియన్లుగా ఉంది. భారతదేశ జనాభా వివరాలు, వివిధ భాషలు లేదా మాతృభాషకు సంబంధించిన సమాచారంతో సహా, Demographics of India - Wikipedia లో అందుబాటులో ఉంది. భారత ప్రభుత్వం త్వరలో జనాభా లెక్కలు (2021) మరియు కుల (మాతృభాష) సర్వేలను చేపట్టబోతోంది, ఇవి అభివృద్ధి ప్రక్రియలో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకోవడానికి మరియు విధాన మార్పులకు సహాయపడతాయి. భారతదేశంలోని భాషల గురించి వివరణాత్మక సమాచారం కూడా Languages of India - Wikipedia లో అందుబాటులో ఉంది. 1952లో ఢాకాలో జరిగిన బెంగాలీ భాషా ఉద్యమానికి గుర్తుగా ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పాటిస్తారు. అప్పటి పాకిస్తాన్‌లో బెంగాలీని రాష్ట్ర భాషగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్న విద్యార్థులు ఈ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయారు. 1952 ఉద్యమ అమరవీరులను గౌరవించడానికి యునెస్కో ఈ నిర్ణయం తీసుకుంది.

17.9 భారతదేశంలో, 3,000 నుండి 5,000 కంటే ఎక్కువ విభిన్న కులాలు ఉన్నాయని అంచనాలు ఉన్నాయి, ఇంకా ఉపకులాలు కూడా అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇటీవలి కాలంలో, బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలు కుల సర్వేలను చేపట్టాయి, కానీ స్పష్టమైన డేటా ఇంకా వెలువడలేదు, ఇది బీసీలు/ఓబీసీలపై ప్రభావం చూపుతుంది. రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో అధికారిక హోదా కలిగిన 22 షెడ్యూల్డ్ భాషలను చేర్చారు, ఇందులో బోడో, కొంకణి మొదలైన లిపి లేని భాషలు కూడా ఉన్నాయి. భారతదేశంలో నివేదించబడిన మొత్తం సుమారు 19,500 భాషలలో 123 కంటే ఎక్కువ ప్రధాన భాషలు మరియు 270 మాతృభాషలు ఉన్నాయి. 123 ప్రధాన భాషలలో, 30 భాషలకు పది లక్షల కంటే ఎక్కువ మంది మాతృభాషా మాట్లాడేవారు ఉన్నారు. ఆసక్తికరంగా, 2011 భారత జనాభా లెక్కల ప్రకారం 121 భాషలకు 10,000 కంటే ఎక్కువ మంది మాట్లాడేవారు ఉన్నారు. మన చింత శిష్టకరణాలు ఏ స్థానంలో ఉన్నారని?


శిష్టకరణముల మాతృభాష

17.10 పై అంశం, దివంగత శ్రీ కొండవలస చలపతి రావు పట్నాయక్ గారు తెలుగులో రచించి 1984వ సంవత్సరంలో విడుదల చేసిన 'శిష్టకరణాల సంపూర్ణ చరిత్ర' పుస్తకంలోని 45-46 పేజీల నుండి తీసుకోబడినది. శిష్టకరణాల మాతృభాష ఒడియా గానీ, తెలుగు గానీ కాదని, అది కోరోనో భాష అనే ఒక ప్రత్యేక భాష అని అందులో పేర్కొనబడింది. తూర్పు బెంగాల్ నుండి వలస వచ్చి, మన సమాజం పూర్వం మద్రాసు ప్రావిన్స్‌లో భాగంగా ఉన్న ఒడిశా మరియు ఆంధ్ర సరిహద్దు జిల్లాలలో స్థిరపడింది. ఈ భాష బెంగాలీ మరియు ఒరియా భాషల మిశ్రమం అని చెప్పబడింది, దానికి కొన్ని ఉదాహరణలు కూడా ఇవ్వబడ్డాయి.


17.11 కింద ఇవ్వబడినవి, 16.11.1998 నాటి NCBC యొక్క 15 పేజీల ప్రచురిత పత్రం నుండి తీసుకున్న కొన్ని భాగములు. ఇవి, 5.5.1998న హైదరాబాద్‌లో ప్రజా విచారణలు నిర్వహించిన తర్వాత, వెనుకబడిన తరగతుల కేంద్ర జాబితాలో చేర్చాలని కరుణీగర్ మరియు శిష్టకరణం కమ్యూనిటీలు సమర్పించిన రెండు వేర్వేరు దరఖాస్తులను పరిష్కరించడానికి సంబంధించిన కార్యకలాపాలు. AISKA మరియు APSKA తరపున దివంగత శ్రీ ఏ.వి. జగన్నాథరావు, శ్రీ ఎన్.ఎస్.వి. ప్రసాదరావు మరియు మరో నలుగురు ప్రాతినిధ్యం వహించి, శిష్టకరణాల తరపున విజ్ఞప్తిని సమర్పించి/సమర్థించారు. కచ్చితంగా చెప్పాలంటే, NCBC తన ఉత్తర్వులో, ఆ కులం యొక్క మూలం, సామాజిక మరియు ఆర్థిక స్థితి, వారు చేసే వృత్తులు, జనాభా పరిమాణం, మాతృభాష మొదలైన వాటి గురించి పేర్కొంది. ఈ కమ్యూనిటీ జనాభా 6,21,289, ఇది ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లాలలో కేంద్రీకృతమై ఉంది. శిష్టకరణాలను పట్నాయక్ లేదా ఒరియా కరణాలు అని కూడా పిలుస్తారు. వారు ఒరిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌కు వలస వచ్చారు. వీరు ఎక్కువగా శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లాలలో కనిపిస్తారు. వారి మాతృభాష ఒరియా.


सदस्य–सचिव
राष्ट्रीय पिछड़ा वर्ग आयोग
भारत सरकार
त्रिकूट-1, भीकाएजी कामा प्लेस, नई दिल्ली - ११००६६

पी. एस. कृष्णन्
P. S. KRISHNAN
6183190

Member - Secretary
National Commission for Backward Classes
Government of India
Trikoot - 1, Bhikaiji Cama Place, New Delhi - 110 066

NCBC Advice No. Andhra Pradesh 36, 37/98 16. 11. 1998


NCBC Advice No. Andhra Pradesh 37/98

NATIONAL COMMISSION FOR BACKWARD CLASSES

Andhra Pradesh Bench

FINDINGS

Per Shri P.S.Krishnan, Member-Secretary

Case: Request for Inclusion of "Sistakaranam" in the Central List of Backward Classes for Andhra Pradesh

## కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. *(మునుపటి పేజీ నుండి కొనసాగింపు)*

II. Public Hearing

2. The Two-Member Andhra Pradesh Bench of the NCBC consisting of Shri P.S.Krishnan, Hon'ble Member-Secretary and Shri Sahu Akshaya Bhai, Hon'ble Member held a Public Hearing inter alia in respect of this caste/community at Hyderabad on 5.5.98. At the Public Hearing the State Government was represented by Shri L. Shafiquzzaman, Secretary in charge of Backward Classes Welfare, Shri Chandrasekhara Rao, Joint-Director, BC Welfare and other officers in the office of the Commissioner for Backward Classes Welfare. The caste/community was represented by Shri A.V.Jagannadha Rao, Shri N.S.V.Prasada Rao and 4 others.

4. The Andhra Pradesh Sistakaranam Association has furnished the following data/information by filling up the NCBC's Questionnaire:-

(1) Sistakaranams are also "synonymously known as Chittikaranams and Karanams"

(2) The population of the community is 6,21,289 which is largely concentrated in the Srikakulam, Vizianagaram and Visakhapatnam districts.

(3) The caste/community is considered "Socially Backward in all aspects"

(4) "There is no specific traditional occupation for the peole of the community. However the people are earning their livelihood as workers-cum-agricutlural labourers, working under land-lords and also working as merchant clerks in small towns and other odd jobs. Thus majority people are living on physical labour and working menial jobs."

7. The "Sistakaranam" caste/community is described in the Report of the Backward Classes(Muralidhara Rao) Commission,1982 of Andhra Pradesh as follows:-

"Sistakaranams are also known as Patnaiks or Oriya Karnams. They migrated from Orissa State to Andhra Pradesh. They are mostly found in Srikakulam, Vizianagaram and Visakhapatnam Districts. Their mother-tongue is Oriya. Up to

AUTHENTICATED

P. S. KRISHNAN
Member Secretary
National Commission
for Backward Classes

168

17.12 1998లో ఎన్‌సిబిసికి సమర్పించిన 6,21,289 శిష్టకరణం జనాభా గణాంకాలలో వివిధ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో ఉన్న మన సమాజ సభ్యులందరూ చేరి ఉన్నారని భావించబడుతోంది. ఒకవేళ మనం 28 సంవత్సరాల కాలానికి కనీస సగటు వార్షిక వృద్ధి రేటును సంవత్సరానికి 1%గా పరిగణించినట్లయితే, చక్రవడ్డీ పద్ధతిలో లెక్కించినపుడు, ప్రస్తుతానికి సుమారుగా 8,20,904 మంది ఉంటారు. సరైన సర్వేలు నిర్వహించినట్లయితే, వాస్తవ సంఖ్య ఇంకా చాలా ఎక్కువగా ఉండవచ్చు. నేడు మన సభ్యులు భారతదేశంలోని దాదాపు 16 రాష్ట్రాలలో విస్తరించి ఉన్నారు మరియు అమెరికా, యూకే/యూరప్, కెనడా, జర్మనీ, ఆస్ట్రేలియా, సింగపూర్ మరియు గల్ఫ్ వంటి కొన్ని విదేశాలలో కూడా నివసిస్తున్నారు/స్థిరపడ్డారు.

17.13 ప్రపంచవ్యాప్తంగా, గత 125 సంవత్సరాల తరాలను ఈ క్రింది విధంగా 8 వర్గాలుగా విభజించారు: -

| Generation | Birth Years |
|---|---|
| The Greatest Generation (GI Generation) | Born 1901–1927 |
| The Silent Generation | Born 1928–1945 |
| Baby Boom Generation | Born 1946–1964 |
| Generation X | Born 1965–1980 |
| Millennial Generation or Generation Y | Born 1981–1996 |
| Generation Z or iGen | Born 1997–2010 |
| Generation Alpha | Born 2010–2024 |
| Generation Beta | Born 2025–2039 |

వివరణాత్మక వివరణలను చూడటానికి దయచేసి ఇక్కడ క్లిక్ చేయండి. A Year-by-Year Guide to the Different Generations

శిష్టకరణాలు కూడా సంవత్సరాలు, దశాబ్దాలు మరియు తరాలుగా మారుతున్న పోకడలు మరియు పరివర్తనలకు అనుగుణంగా మారుతున్నారు. గత నాలుగు తరాలైన జెన్ వై, జెన్ జెడ్, జెన్ ఆల్ఫా మరియు జెన్ బీటా మరింత ప్రగతిశీలమైనవి మరియు పరివర్తనాత్మకమైనవి. ఈ క్రమంలో, కొత్త తరాలు జీవన పరిస్థితులకు అనుగుణంగా మారడానికి కుటుంబ మూలాలు, సంప్రదాయాలు మరియు విలువలకు దూరమయ్యే అవకాశం ఉంది, అలాగే మన మాతృభాషను కూడా మరచిపోవచ్చు. అందువల్ల, అన్ని రంగాలలో వారికి సమాచారం అందించి, నవీకరించాల్సిన అవసరం ఉంది.



History of Sistakaranams (History of Patnaiks)

పై దానిని చూడటానికి దయచేసి ఇక్కడ క్లిక్ చేయండి: https://youtu.be/eNwsj9ngO5E?si=BP1PsOVNgdAnMGs3



#కోటబొమ్మాళి కరణాలు #kotabommali Karanalu

566 views • 10 months ago

https://youtu.be/mpnzr4lPX7s?si=22HKqA8-J3jgeyZx మన సమాజం మీద మరో వీడియో.

## కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. *(మునుపటి పేజీ నుండి కొనసాగింపు)*

17.16 విశాఖపట్నంకు చెందిన శ్రీ వాడాడ ఉమామహేశ్వర రావు, ఒక సీనియర్ కమ్యూనిటీ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది మరియు గొప్ప భాష/సాంఘిక/సాంస్కృతిక వేత్త. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లో నాలుగు దశాబ్దాలకు పైగా మా శిష్టకరణం సంఘానికి నాయకత్వం వహించారు. అతను తెలుగు మరియు కరణం భాష రెండింటిలోనూ రాయడం / కంపోజ్ చేయడం / పాడటం మరియు ముఖ్యమైన సందర్భాలలో హాజరు కావడం పట్ల మక్కువ కలిగి ఉన్నాడు. నీలి మేఘోనీరే ...., దోసో లోకోరే గిత్తో గైనే ..., సన్నో సన్నో ఘోరోనీ ..., అసో అసో జైవా, కోరనో భాషా పాఠశాలకు ... మొదలైన కొరనో భాషలో శ్రీ రావు వ్రాసిన ఈ క్రింది పాటలను దయచేసి చదవండి. అంతకుముందు, అతని తెలుగు పాటలైన వందనాలు (మహిళా దినోత్సవ ప్రత్యేక నివాళి గీతం), పాడరా మన జాతి వైభవాన్ని (శిష్టకరణాలు), (AIPSKA), స్వాతంత్ర్య దినోత్సవం @75 (AIPSKA), మరియు ఉగాది వేడుకలు (AIPSKA) మొదలైనవి YouTube పేజీలలో అందుబాటులో ఉన్నాయి.

ఒడియా భాషలో :-

**నీలి మేఘోనీరే, బారో జుఆరోరే,**
తీ గైలా గిత్తో సుబ్బుచూ ఏ బెలోరే
II నీలి మోఘోనీరే II
కే పూర్వో పుణ్యతీ, తో సంగో హొయికోరి
కే పూర్వో పుణ్యతీ, తో సంగో హొయికోరి
అపురూపో హోయికోరి తెవీచు మో మొన్నోరే
II నీలి మోఘోనీరే II
తో స్నేహోరే రొయిలా మదురో సుగొందోని
తో స్నేహోరే రొయిలా మదురో సుగొందోని
మో హృదోయ భారోకు పసిరిలాపిరి కోరో
మో హృదోయ భారోకు పసిరిలాపిరి కోరో
II నీలి మోఘోనీరే II
నో పయిలా ఆనందయాకా తూ
నో పయిలా ఆనందయాకా తూ
కైకితీ పక్కురుకని దూరో హొయిజావుచూ
కైకితీ పక్కురుకని దూరో హొయిజావుచూ
II నీలి మోఘోనీరే II

**దోసో లొక్కొరే గిత్తో గైనేభీ.....**
తా అంకితొ కాకూ జోనుకూకా.....
II దోసో II
పుల్లో తుట్టూరే పుల్లో కెత్తె పుట్టినా....
మందిరుకు జల్లెరో సే గొట్టేకా ......
గోపాలుకు కేతే లొక్కొ గోపికాని తన్నెభీ ...
ఋక్కురే థయిలా రాధ గోట్టేయాకా.. ఆ ఆ ...
II దోసో II
ఆకాసో సైరే నక్షోత్రోని కెత్తె తన్నెభీ ......
సుందోరో చందోరో అసలు జొనోయేకా,..ఆఆ...
మొరు భూమిరే కెత్తె ఋతువుని తన్నెభీ
ఉత్సవో కోరిలా బసంతో గొట్టేకా ఆ ఆ ....
మొ అక్కీనీరే కెత్తె హోజారో అల్లో తన్నెభీ
సే అదృష్టోకు కారణో తో ప్రేమొ గోట్టేకా ఆ ఆ...
II దోసో II
సన్నో సన్నో ఘోరోని,
ఘోరో పురా మోనోషోని,
మా బప్పో, వజ్జా ఆయీని
ఓభిమానోని మొజ్జిరే.....
చల్లు థిల్లా సుందరో దిన్నోని
సే సుందరో దిన్నోని, అవునైరే....
II సన్నో సన్నో II
జొన్నోకు డక్కికోరి, మాని
అమ్మొకు ఖోవీలా దిన్నోని
ఆయీని గిత్తో గైకోరి అమ్మొకు
సోవుతీల్లా దిన్నోని అవునై,
అవునైరే.........
II సన్నో సన్నో II
సే సున్నా దిన్నోని ఔ నైరేభై
సే మోనోసోని అవునాంతి రే భై
తెబ్బోరో బొడ్డో బొడ్డో పొరిబారోని
ఆజి ఖోన్డో ఖోన్డో హోయి జైచిరే,
హోయి జైచిరే.......
II సన్నో సన్నో II
నిజోరే పిల్లాని మాబప్పోనుకు
ఘోరోటుం ఖేద్దిదేవుతుల్లా దిన్నోనిరే ,
సునీవాకు బొడ్డో కొష్టో లగ్గచ్చి
పిల్లని బిదేశోనిరే
బుడా మా బాప్పోని ఆశ్రమోనిరే .....
II సన్నో సన్నో II

**కొర్ణొభాష పాట తెలుగులో...**
**ఎటు వెళుతోందీ సమాజం?**

ఎటు వెళ్లాయి ఆ సరదా రోజులు
చిన్ని చిన్ని ఇల్లు
ఇంటి నిండా మనుషులు
II ఎటు వెళుతోందీ సమాజం II
పండగ పున్నాల్లో
ఇంట్లో అందరు కలసి
సుఖ సంతోషాలతో ఉన్న రోజులు,
ఆ సరదా సరదా రోజులు...
II ఎటు వెళుతోందీ సమాజం II
మనిషి మనిషికీ బేధాలు
మనిషి మనిషికీ దూరాలు
ఒకరు బాగుంటే
చూడలేదురా ఈ సమాజం
II ఎటు వెళుతోందీ సమాజం II
ఒకే ఊరిలో ఉండి కలుసుకున్న
రోజులు లేవు మరి లేవురా అన్నయా
పంక్తి భోజనాల్లో కలిస్తే నవ్వేసి
వెళ్లిపోతున్న రోజులు నడుస్తున్నాయిరా
II ఎటు వెళుతోందీ సమాజం II
మరిరావు ఆనాటి సరదా రోజులు,
మరిరారు అలనాటి మంచి మనుషులు,
తల్లులేమో డ్యూటీల్లో
పిల్లలేమో ఆయాల దగ్గర
II ఎటు వెళుతోందీ సమాజం II
ఎలాంటి చెడు దినాలు
వచ్చినాయిరోయ్ అన్నయా...
తల్లీపిల్లల మధ్య బంధాలు మరి లేవు,
అన్నాచెల్లెల్ల మధ్య ఆ ప్రేమలు మరి లేవు.
II ఎటు వెళుతోందీ సమాజం II

**అసో అసో జయివా......**
"కొరోనో భాషా" స్కూలుకు,
సిక్షివా అమ్మే సోబ్బనే .....repeat.
అమ్మోరో కొరోనో భాషాకూ.
IIఅసో అసోII
మసుకు థోరే అమ్మే
బోసివా పోరిక్షానిరే,
సిక్షికోరి భల్లే అమ్మే లెక్కివా .......
అద్దికో నోంబోరో అనివా
IIఅసో అసోII
సన్నో బొలె పొరిక్షాని పిరి
భల్లయి పొడికొరి లెక్కివా
అద్దికో నోంబోరో అనివా
ప్రశంసా పత్రోని పయివా
IIఅసో అసోII
ఘొరే బోసికొరి సిక్షివా
అమ్మోరో కొరోనో భాషా సిక్షివా
పైసా నై పొత్తోరో నై
సుచ్చారేకా సిక్కివా
IIఅసో అసోII
సొక్కాలోటుం రత్తి జాకా
చల్లుచీ అమ్మరో స్కూలు.
నిత్య నుత్తనో కొత్తాని
సిక్షికోరి అసివా
IIఅసో అసోII
నువ్వా నువ్వా స్నేహోనీ
పురునా పురునా సొంగాతోని
గొతో దిన్నోరే కొత్తానీ
సునేకు భల్లో లగ్గచ్చి
IIఅసో అసోII

https://youtu.be/CUStSVWIOHg?si=PPaTZOxCfgY0HoNy




Sistakaranam Community Song

పాడరా మన జాతి వైభవాన్ని ..... VU రావు / గాయకుడు / రచయిత

https://youtu.be/M-pkx8ARjUk?si=V5jLN58VsHi5TVch
https://youtu.be/LcRQCzV9jYU?si=gKQAsOOrIK6g1yVF
https://youtu.be/id1cAdTLrRU?si=0jNXzqn5-qmTccee

*(కొనసాగుతుంది)*